# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
26-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 267
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, గురువారం, తిథి : ద్వాదశి ఉ.09.44 వరకు, నక్షత్రం: పూర్వాభాద్ర, ఉ:11.27 వరకు, వర్జ్యం: సా.08.14-09.42 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.05-10.51 వరకు, రాహుకాలం: మ.01.26-02.52 వరకు




## జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ

అయోధ్య రామమందిరం ప్రారంభానికి మోదీకి ఆహ్వానం

ఎంతో అదృష్టంగా భావిస్తున్నా.. ప్రధాని ట్వీట్

2



## వీడిన ఉత్కంఠ..

బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి ఖరారు

నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డి..

బీఫాం అందజేసిన సీఎం కేసీఆర్

ఏకగ్రీవంగా బీఆర్ఎస్ పార్టీ కీలక సభ్యులు తీసుకున్న నిర్ణయం పట్ల సీఎం కేసీఆర్ హర్షం

**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనం న్యూస్):** నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డిని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ప్రస్తుత నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి ఆమెకు బీఫామ్ అందజేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం నర్సాపూర్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న మదన్ రెడ్డికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. పార్టీలో అంతర్గత సర్దుబాటు చేస్తూ అధినేత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో భేటీ అయిన బీఆర్ఎస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏకగ్రీవంగా బీఆర్ఎస్ పార్టీ కీలక సభ్యులు తీసుకున్న నిర్ణయం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. మదన్ రెడ్డి నాతో పార్టీలో మొదటినుంచి కొనసాగుతున్న సీనియర్ నాయకుడు. 35 ఏళ్ల నుంచి నాతో సన్నిహితంగా కొనసాగుతున్న నేతగా నాకు అత్యంత ..మిగతా 2లో

# బీజేపీకి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా



## సొంతగూటికి వెళ్తున్నా..: రాజగోపాల్‌రెడ్డి

మళ్లీ మునుగోడు నుంచే పోటీ చేస్తా

కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో పెడతారనుకున్నా

ప్రతిపక్షం గొంతు లేకుండా చేసింది బీఆర్ఎస్

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలు విశ్వసిస్తున్నారు

తుదిశ్వాస వరకు బీజేపీలో ఉండాలనుకున్నా..

కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశిస్తే.. కేసీఆర్‌పైనా పోటీ చేస్తా..

కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలనే నా పోరాటం

27న రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు ప్రకటన

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**మొయినాబాద్, అక్టోబర్ 25 (మనం న్యూస్):**

రాష్ట్రంలో బీజేపీకు షాక్ తగిలింది. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. కేసీఆర్‌ను గద్దెదించాలని తెలంగాణ సమాజం కాంగ్రెస్‌నే ఎంచుకుందని.. అందుకే బీజేపీని వీడి నేను సొంతగూటికి వెళ్తున్నానని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. డబ్బు కోసం, పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిని కాదని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఈనెల 27న రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు ప్రకటించారు. బుధవారం మొయినాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన రాజగోపాల్ రెడ్డి.. బీజేపీ నుంచి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకోవడానికి గల కారణాలను వివరించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సభ్యులతో కలిసి రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడా. రాష్ట్ర సాధనలో ఎంపీగా నా పాత్ర పోషించా. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కేసీఆర్ ..మిగతా 2లో



## రాజగోపాల్‌రెడ్డి రాజీనామా ఊహించిందే!..

టీ బీజేపీ నేతల స్పందన

ఎవరి ఇష్టం వారిది..

రాజగోపాల్‌రెడ్డి రాజీనామాపై కిషన్‌రెడ్డి

బీజేపీపై నిందలు వేయడం సరికాదు: లక్ష్మణ్

రాజగోపాల్‌రెడ్డి పాసింగ్ క్లౌడ్: జితేందర్‌రెడ్డి

రాజగోపాల్ రెడ్డి రాజీనామా నాకు తెలియదు

వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనం న్యూస్):** ఏడాది తర్వాత.. సరిగ్గా ఎన్నికల వేళ బీజేపీకి ఝలక్ ఇస్తూ కాంగ్రెస్‌లో చేరేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిద్ధమయ్యారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయం కాదని గుర్తించానని, కాంగ్రెస్ మాత్రమేనని ప్రజలు భావిస్తున్న తరుణంలో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారాయన. ఈ పరిణామంపై ..మిగతా 2లో

## రూ.500కే వంటగ్యాస్..

ఇంటి యజమానురాలికి రూ.10వేలు

కాంగ్రెస్ హామీలు

జైపూర్, అక్టోబర్ 25 : రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ గెలుపొందితే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, ఇంటి యజమానురాలికి ఏటా రూ.10 వేలు గౌరవ భృతి అందిస్తామని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ హామీలు గుప్పించారు. రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ 1.05 కోట్ల కుటుంబాలకు అందుతుందని ప్రకటించారు. ఝుంఝునులో కాంగ్రెస్ ర్యాలీని ఉద్దేశించి బుధవారం గెహ్లాట్ ప్రసంగించారు. గృహలక్ష్మి గ్యారంటీ కింద ఇంటి యజమానురాలికి ఏటా రూ.10 వేలు గౌరవ భృతి కల్పిస్తామని చెప్పారు. రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 25న ఎన్నికలు జరగనున్నాయి.



2

## గవర్నర్ ఇంటిపై పెట్రోల్ బాంబు దాడి..

డీఎంకేపై బీజేపీ విమర్శలు..

పెట్రోల్ బాంబు విసిరిన వ్యక్తి అరెస్ట్



## కాంగ్రెస్, బీజేపీ కుట్రలు పన్నుతున్నాయి

రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు

మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే : మంత్రి హరీశ్‌రావు

**సంగారెడ్డి, అక్టోబర్ 25 (మనం న్యూస్):** మునుగోడు మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సదాశివపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనబిన్ ఫౌండేషన్ నేత ముఖీమ్ తన మద్దతుదారులతో బీఆర్ఎస్‌లో చేరగా, ఆయనకు హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అన్న, తమ్ముడు చెరొక పార్టీలో ఉంటూ.. ఇన్నాళ్లు అన్న బీజేపీకి, తమ్ముడు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చినా ఏ పార్టీ కూడా చర్యలు తీసుకోలేదన్నారు. రెండు పార్టీలు కలిసి, తెలంగాణ బిడ్డను ఓడించాలని ప్లాన్ చేశాయన్నారు. సిద్ధాంతం లేని పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మరు అని స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి రోజు మాట్లాడుకొని పని చేస్తున్నారని పేర్కొన్నారు. కిషన్ రెడ్డి మరికొందరిని కాంగ్రెస్ పార్టీలోకి పంపే యత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి బీజేపీ సరెండర్ అయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. దీంతో కషాయానికి, కాంగ్రెస్‌కు మధ్య ఉన్న బంధం బట్టబయలు అయిందన్నారు. కేసీఆర్ను తట్టుకోలేక, బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు ..మిగతా 2లో

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

అధిష్ఠానం ఎక్కడ చేయమంటే అక్కడే పోటీ

నా సోదరుడు చేరిక విషయం నాతో మాట్లాడలేదు..

అధిష్టానంతో మాట్లాడారు

కాంగ్రెస్‌లోకి రాజగోపాల్‌రెడ్డి..

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సంబంధించిన రెండో విడత జాబితా సిద్ధమవుతుందని.. దాన్ని ఈ నెల 26న అధిష్ఠానం విడుదల చేస్తుందని ..మిగతా 2లో



## ఇది అభివృద్ధికి.. అహంకారానికి మధ్య యుద్ధం..

ఈ పోరాటంలో అభివృద్ధే గెలుస్తుంది

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం, అక్టోబర్ 25 (మనం న్యూస్):** ఖమ్మం అభివృద్ధికి, ఓ పెద్ద మనిషి అహంకారానికి మధ్య జరుగుతున్న యుద్ధమని ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్ ..మిగతా 2లో

## కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతుల్లో పెట్టొద్దు

మంత్రి గంగుల కమలాకర్

ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మంత్రి

2



## టీ కాంగ్రెస్ సెకండ్ లిస్ట్ రెడీ..




ప్రాబబుల్స్ జాబితా ఇదే

**న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబర్ 25 (మనం న్యూస్):** కాంగ్రెస్ రెండో జాబితాలో టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది. ఎల్లారెడ్డి, ..మిగతా 2లో

## మరో తొమ్మిది పార్టీలకు గుర్తుల కేటాయింపు

ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ

సర్వీసు ఓటర్ల బ్యాలెట్ పత్రాల్లో 'నన్ ఆఫ్ ది ఎబౌ'

ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు నచ్చకపోతే నోటాకు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం వెసులుబాటు

సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా!



**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనం న్యూస్):** శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే మరో తొమ్మిది పార్టీలకు గుర్తులు కేటాయిస్తూ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. పరివర్తన్ పార్టీ ఆఫ్ ఇండియాకు విజిల్ గుర్తు, విశ్వభారత్ పార్టీకి ఏడు కిరణాలతో ఉండే పెన్ను పాళీ, ప్రజా ఏక్తా పార్టీకి ప్రెజర్ కుక్కర్, భారత్ సమాజ్ డెవలప్ పార్టీకి వాటర్ ట్యాంకర్, భారత చైతన్య యువజన పార్టీకి చెరుకు గడ, తెలంగాణ రాజ్య సమితికి గ్యాస్ సిలిండర్, ..మిగతా 2లో

### మంచిమాట

ఒకరి తలరాతను మంచిగా మార్చే శక్తి మనకు లేకపోవచ్చు.. ఒకరు మన వల్ల సంతోషంగా జీవించేలా మార్చే శక్తి మనలోనే ఉంది. అది కేవలం కల్మషం లేని మనస్సుతోనే సాధ్యం..!

శుభోదయం

## గవర్నర్ ఇంటిపై పెట్రోల్ బాంబు దాడి..

చెన్నై, అక్టోబర్ 25 : తమిళనాడులో గత కొంత కాలంగా గవర్నర్ వర్సెస్ డీఎంకేగా వ్యవహారం కొన సాగుతోంది. గవర్నర్ ఆర్ ఎన్ రవి, బీజేపీకి అనుకూలంగా వ్యవహ రిస్తున్నారంటూ అధికార డీఎంకే పార్టీ ఆరోపణలు చేస్తోంది. సీఎం ఎంకే స్టాలిన్ కూడా నేరుగా గవర్నర్‌పై తన అసంతృప్తిని వెల్లగక్కుతున్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ అధికారిక నివాసంపై పెట్రోల్ బాంబు విసిరిన వ్యక్తిని బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యాహ్నం 2.45 గంటల సమయంలో కారుక వినోద్ అనే వ్యక్తి రాజ్ భవన్ ప్రధాన గేటు వద్ద పెట్రోల్ బాంబులను విసిరాడు. 2022లో చెన్నైలోని బీజేపీ కార్యాలయం వద్ద బాంబులు విసిరిన కేసులో కూడా వినోద్ అరెస్టయ్యాడు. ఈకేసులో మూడు రోజుల క్రితమే విడుదయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సైదాపేట కోర్టు ఆవరణలో పార్క్ చేసిన ద్విచక్ర వాహనాల నుంచి పెట్రోల్ చోరీ చేసి, రాజ్ భవన్ వైపు వెళ్లి రెండు బాటిళ్లలోని పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు తెలిపారు. మరో రెండు పెట్రోల్ బాంబులు విసరడానికి సిద్ధమవుతున్న సమయంలో పోలీసులు అతడిని అడ్డుకున్నారు. ఈ ఘటనపై బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై స్పందించారు. రాజ్ భవన్‌పై పెట్రో బాంబులు విసరడం రాష్ట్రంలో నిజమైన శాంతిభద్రతలకు అద్దం పడుతోంది. డీఎంకే మాత్రం చిన్న విషయాలపై ప్రజల దృష్టిని మరల్చేందుకు నిమగ్నమై ఉండగా నేరాగాళ్లు వీధుల్లోకి వస్తున్నారు అని ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. 2022లో చెన్నైలోని బీజేపీ కార్యాలయంపై దాడి చేసిన ఈ వ్యక్తే రాజ్ భవన్ పై దాడి చేశాడు. ఈ దాడులకు డీఎంకేనే స్పాన్సర్ చేస్తుందని ఎవరైనా అనుకోవచ్చని, ఇప్పుడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు సిద్ధమవుతాడంటూ విమర్శించారు.

## టీ కాంగ్రెస్ సెకండ్ లిస్ట్ రెడీ..

(మొదటిపేజీ తరువాయి)

ఎల్బీ నగర్, మిర్యాలగూడ, వైరా, ఇల్లందు, బాన్సువాడ, తుంగతుర్తి, భువనగిరి, మక్తల్, హుస్నాబాద్, హుజూరాబాద్, భోథ్ నియోజకవర్గాల్లో తీవ్ర పోటీ ఉంది. ఎల్బీ నగర్ నుంచి కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి టికెట్ ఆశిస్తుండగా, హుస్నాబాద్ నుంచి కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ టికెట్ ఆశిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పొన్నం ప్రభాకర్, మధు యాష్కీ కీలకంగా పనిచేశారు. ఇంకా తమ టికెట్ ఖరారు కాకపోవడంపై నేతలు అసంతృప్తిలో ఉన్నారు. బుధవారం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో మిగిలిన 64 స్థానాల్లో 40 నుంచి 50 అసెంబ్లీ స్థానాలు క్లియర్ అయ్యే అవకాశం ఉంది. 10 నుండి 14 అసెంబ్లీ స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆయా నియోజక వర్గాల్లో పోటీ తీవ్రంగా ఉండడంతో అక్కడి అభ్యర్థులతో మాట్లాడిన తర్వాత క్లియర్ చేసే అవకాశం ఉంది. మునుగోడు, హుస్నాబాద్, పాలేరు, చెన్నూరు స్థానాల్లో వామపక్షాలు- కాంగ్రెస్ మధ్య పంచాయితీ నడుస్తోంది.

**టీ.కాంగ్రెస్‌లో రెండో అభ్యర్థుల ప్రాబబుల్స్ జాబితా**

జడ్చర్ల: అనిరుధ్‌రెడ్డి/ఎర్రశేఖర్
మహబూబ్‌నగర్: యెన్నం శ్రీనివాస్‌రెడ్డి/ఒబెదుల్లా కొత్వాల్
దేవరక్రద- జి.మధుసుధన్‌రెడ్డి/కాటం ప్రదీప్‌గౌడ్
మక్తల్: శ్రీహరి ముదిరాజ్/కొత్తకోట సిద్ధార్థ్‌రెడ్డి
నారాయణపేట: కుంభం శివకుమార్/ఎర్ర శేఖర్
వనపర్తి- చిన్నారెడ్డి/మేఘారెడ్డి
దేవరకొండ-బాలు నాయక్
భువనగిరి- కుంభం అనిల్
సూర్యాపేట-పటేల్ రమేష్/ ఆర్.దామోదరరెడ్డి
మిర్యాలగూడ- సీపీఎం
మునుగోడు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి?
తుంగతుర్తి- అద్దంకి దయాకర్/ప్రీతం/వడ్డేపల్లి రవి
ఖమ్మం-తుమ్మల నాగేశ్వరరావు
పాలేరు- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
ఇల్లందు-కోరం కనకయ్య/ప్రవీణ్ నాయక్
కొత్తగూడెం-సీపీఐ
పినపాక-సూర్యం(సీతక్క కుమారుడు)
అశ్వారావుపేట-తాటి వెంకటేశ్వర్లు/సున్నం నాగమణి
సత్తుపల్లి-సంభాని చంద్రశేఖర్‌రావు
వైరా-బానోతు విజయాబాయి/సీపీఐ
సిర్పూర్- రావి శ్రీనివాస్/అనిల్‌కుమార్/కృష్ణారెడ్డి
ఆసిఫాబాద్- శ్యామ్ నాయక్/రేణుక
ఆదిలాబాద్- కంది శ్రీనివాస్‌రెడ్డి/గండ్ర సుజాత
చెన్నూర్- నల్లా ఓదెలు/బొడ్డ జానార్ధన్
ఖానాపూర్- భరత్ చౌహాన్/రేఖానాయక్
బోథ్- రాథోడ్ బాపురావు/నరేష్ జాదవ్
ముథోల్- ఆనందరావు పటేల్/పత్తిరెడ్డి విజయ్‌కుమార్
కరీంనగర్- కొత్త జైపాల్‌రెడ్డి/రోహిత్‌రావు
హుజూరాబాద్- బల్మూరి వెంకట్ ప్రణవ్‌బాబు
చొప్పదండి-మేడిపల్లి సత్యం/భానుప్రియ
కోరుట్ల-జువ్వాడి నర్సింగరావు
కామారెడ్డి-షబ్బీర్ అలీ
నిజామాబాద్ అర్బన్-ధర్మపురి సంజయ్/మహేష్‌కుమార్ గౌడ్
నిజామాబాద్ రూరల్-సుభాష్‌రెడ్డి/భూపతిరెడ్డి నర్సారెడ్డి
బాన్సువాడ- కాసుల బాలరాజు/అనిల్‌కుమార్‌రెడ్డి
ఎల్లారెడ్డి- మదన్మోహన్‌రావు/సుభాష్‌రెడ్డి
జుక్కల్-గంగారాం/తోట లక్ష్మికాంతరావు
వరంగల్ ఈస్ట్- కొండా సురేఖ
జనగామ- కొమ్మురి ప్రతాప్‌రెడ్డి/టీజేఎస్ కోదండరామ్
పరకాల-కొండామురళి/గాజర్ల అశోక్/ఇనిగాల వెంకట్‌రామిరెడ్డి
డోర్నకల్-నెహ్రు నాయక్‌రామ్/చంద్రనాయ్
వరంగల్ వెస్ట్- నాయిని రాజేందర్‌రెడ్డి/జంగా రాఘవరెడ్డి
మహబూబాబాద్- బలరాం నాయక్/బెల్లయ్య నాయక్/మురళీ నాయక్
పాలకుర్తి-ఝాన్సీరెడ్డి/తిరుపతిరెడ్డి
వర్ధన్నపేట-కే.నాగరాజు/సిరిసిల్ల రాజయ్య
నారాయణ్ఖేడ్-సురేష్ షెట్కర్/సంజీవరెడ్డి
నర్సాపూర్-గాలి అనిల్‌కుమార్/అవుల రాజిరెడ్డి
దుబ్బాక-చెరుకు శ్రీనివాస్‌రెడ్డి/ కత్తి కార్తీక
పఠాన్‌చెరు-నీలం మధు /కాట శ్రీనివాస్‌గౌడ్
సిద్ధిపేట-పూజల హరికృష్ణ/శ్రీనివాస్‌గౌడ్, భవానిరెడ్డి
తాండూర్-కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి-మనోహర్‌రెడ్డి
మహేశ్వరం- పారిజిత నర్సింహారెడ్డి/చల్లా నర్సింహారెడ్డి
శేరిలింగంపల్లి-రఘునాథ్ యాదవ్/జగదీశ్వర్‌గౌడ్
ఎల్బీ నగర్- మధుయాష్కీగౌడ్, మల్‌రెడ్డి రాంరెడ్డి
ఇబ్రహీంపట్నం-మల్‌రెడ్డి రంగారెడ్డి
కూకట్‌పల్లి- గొట్టిముక్కల వెంగల్‌రావు/సత్యం శ్రీరంగం
రాజేంద్రనగర్-జ్ఞానేశ్వర్ ముదిరాజ్ /గౌరీ సతీష్
జూబ్లీహిల్స్- అజారుద్దీన్/విష్ణువర్ధన్‌రెడ్డి
ఖైరతాబాద్-రోహిన్‌రెడ్డి/విజయారెడ్డి
అంబర్‌పేట- మోత రోహిత్/నూతి శ్రీకాంత్‌గౌడ్
చార్మినార్-అలీ మస్కతి
కంటోన్మెంట్- వెన్నెల(గద్దర్ కూతురు)/పిడమర్తి రవి

# బీజేపీకి రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

తన పార్టీలో చేర్చుకున్నారు. అప్పటి నుంచే కేసీఆర్‌పై నా పోరాటం ప్రారంభమైంది. 100 మంది బీఆర్ఎస్ నేతలు ఎంతో కష్టపడితే మునుగోడు ఉప ఎన్నికలో ఆ పార్టీ గెలిచింది. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమే అని అప్పుడు భావించాను. దుబ్బాక, హుజూరాబాద్ ఫలితాలు చూసి బీజేపీపై అప్పుడు నమ్మకం కలిగింది. ప్రస్తుతం బీజేపీ నాయకత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల కారణంగా ప్రజల్లో నమ్మకం పోయింది. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఎల్బీనగర్ లేదా మునుగోడు టికెట్ ఇచ్చేందుకు బీజేపీ సిద్ధపడింది. కానీ, ప్రజల అభీష్టం మేరకు కాంగ్రెస్‌లో చేరుతున్నా. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సర్వేలు చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో ఉంటేనే మీరు గెలుస్తారని ప్రజలు నాతో చెప్పారు అని రాజగోపాల్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో అవినీతిపై కేంద్రం దృష్టి సారించకపోవడమే తాను పార్టీ మారేందుకు ప్రధాన కారణమని అన్నారాయన. తెలంగాణ ఇచ్చినా కాంగ్రెస్ రెండుసార్లు ఓడింది. కాంగ్రెస్ నాయకత్వ తప్పుడు నిర్ణయాలతో రెండుసార్లు ఓడాం. కానీ, తెలంగాణ సమాజం కేసీఆర్‌ను గద్దె దించేందుకు కాంగ్రెస్‌ను ఎంచుకుంది. ప్రజల అభీష్టం మేరకే నేను పార్టీ మారుతున్నా అని రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.

**డబ్బుతో నన్ను ఓడించారు**

కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలనే నా పోరాటం మొదలుపెట్టాను. తెలంగాణ ఉద్యమంలో ఎంపీగా నేను ఎంతో కృషి చేశా. కానీ, తెలంగాణ ఏర్పాటు తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకత్వ ఎంపికలో జరిగిన కొన్ని తప్పుల వల్ల పార్టీకి నష్టం జరిగింది. 12 మంది కాంగ్రెస్ సభ్యుల్ని లాక్కుని ప్రతిపక్షం గొంతు లేకుండా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ బలహీన పడ్డ తర్వాత కేసీఆర్‌ను గద్దె దించేది బీజేపీ అని నేను నమ్మి బీజేపీలో చేరా. మునుగోడులో నన్ను ప్రజలు గెలిపించాలనుకున్నా. కానీ, కేసీఆర్ డబ్బుతో, అధికార దుర్వినియోగంతో నన్ను ఓడించారు అని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు.

**బీజేపీ బలహీనపడడమే కాదు..**

మునుగోడు ఉప ఎన్నిక తర్వాత బీజేపీ అధిష్టాన నిర్ణయాలతో పార్టీ బలహీనపడింది. బీజేపీ నాయకత్వానికి పలు సూచనలు కూడా చేశా. దేశంలోనే అత్యంత అవినీతిపరమైన ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్ అవినీతిపై విచారణ చేస్తారని నమ్మి బీజేపీలో చేరాను. కానీ కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ అవుతుందని అంతా అనుకున్నారు. కేసీఆర్‌ను గద్దె దించి.. ఆయన కుటుంబాన్ని జైలుకు పంపుతారని భావించా. కానీ, అలా జరగలేదు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్న భావన వచ్చింది. మోదీ, అమిత్ షా అంటే నాకు గౌరవం ఉంది. తుదిశ్వాస వరకు బీజేపీలో ఉండాలనుకున్నా.. కానీ కుదరడం లేదు. తెలంగాణలో కేసీఆర్‌ను గద్దెదించేందుకు ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు. కర్ణాటక ఫలితాల తర్వాత తెలంగాణలో పరిస్థితులు మారాయి. అందుకే పార్టీ మార్పుపై నేను స్పష్టమైన ప్రకటన చేశాను. డబ్బులు, కాంట్రాక్టుల కోసం నేను చూడను. అమ్ముడుపోయే వ్యక్తిని అయితే.. మళ్లీ పార్టీ ఎందుకు మారతాను? అని విమర్శలకు కౌంటర్ ఇచ్చారాయన. నాకు ఎల్బీనగర్, మునుగోడు టిక్కెట్ ఇస్తామని బీజేపీ చెప్పింది. కానీ, నేను బీజేపీలో ఉన్నా పోరాడుతా కానీ పోటీ చేయ అని చెప్పా. ఇంతకు ముందు.. నేను పార్టీ మారే సమయంలో రేవంత్ రెడ్డి ఆవేశంగా మాట్లాడారు. ఆ తర్వాత.. రాజగోపాల్ రెడ్డి వస్తా అంటే ఒక మెట్టు దిగుతా బహిరంగంగా ప్రకటించారాయన. రాబోయే ఎన్నికల్లో మనుగోడు నుంచే పోటీ చేస్తా. ప్రాణం ఉన్నంతవరకు మునుగోడులోనే ఉంటా. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే.. కేసీఆర్‌పైనా పోటీచేస్తా. బీఆర్ఎస్‌ను ఓడించడం కాంగ్రెస్‌కే సాధ్యం అని రాజగోపాల్‌రెడ్డి చెప్పారు.

## రాజగోపాల్‌రెడ్డి రాజీనామా ఊహించిందే!..

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ బీజేపీ నేతలు వరుసగా స్పందించారు.

**ఎవరి ఇష్టం వారిది: కిషన్‌రెడ్డి**

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాపై స్పందించారు. ఎవరి ఊహలు వారివి. ఎవరి ఇష్టం వారిది. బీజేపీ పోటీలో లేదని వారు(రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశిస్తూ..) అనుకుంటే సరిపోతుందా? అని అన్నారు.

**ఇప్పుడు ఎలా మాట మార్చారు?: ఈటల రాజేందర్**

రాజగోపాల్ రెడ్డి రాజీనామా ఇంకా చదవలేదు. మొన్ననే బీఆర్ఎస్‌కు.. బీజేపీనే ప్రత్యామ్నాయమన్న రాజగోపాల్ రెడ్డి.. ఇప్పుడు ఎలా మాట మార్చారు? అని హుజురాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. అలాగే.. బీఆర్ఎస్ డబ్బు సంచుల్ని నమ్ముకుందని ఆరోపించిన ఈటల.. తాటాకు చప్పుళ్లకు తాను భయపడనని.. హుజురాబాద్, గజ్వేల్ రెండు చోట్లా తానే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**ఇది బ్రేకింగ్ న్యూస్ ఏమీ కాదు : బూర నర్సయ్య గౌడ్**

రాజగోపాల్ రెడ్డి శరీరం మాత్రమే బీజేపీలో ఉంది. ఆత్మ మాత్రం కాంగ్రెస్‌లోనే ఉండిపోయింది. ఇది బ్రేకింగ్ న్యూస్ ఏమీ కాదు అందరూ ఊహించినదే. రాజగోపాల్ రెడ్డి అన్నంత మాత్రాన... బీజేపీ బీఆర్ఎస్‌కు ఆల్టర్‌నేట్ కాకుండా పోదు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిల్లో జనాలు లేరు. కేసీఆర్‌ని ప్రగతిభవన్ నుంచి ఖాళీ చేయించి పనిలో రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు ఉన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నయం కేవలం బీజేపీనే. నేను పార్టీ అధిష్టానం ఎక్కడి నుంచి పోటీ చేయమంటే అక్కడి నుంచే పోటీ చేస్తాను. నాకు భువనగిరి పార్లమెంటు నుంచి పోటీ చేయాలని ఉంది. కానీ పార్టీ అధిష్టానం తీసుకున్న ఏ నిర్ణయానికైనా శిరసా వహిస్తాను.

**రాజగోపాల్ రెడ్డి రాజీనామా నాకు తెలియదు : వివేక్ వెంకటస్వామి**

రాజగోపాల్ రెడ్డి రాజీనామా నాకు తెలియదు. కానీ, నేను పార్టీ మారుతానని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. అదంతా తప్పు. బీజేపీ అభ్యర్థిగా పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచే పోటీచేస్తా.

**రాజగోపాల్‌రెడ్డి పాసింగ్ క్లౌడ్: జితేందర్‌రెడ్డి**

రాజగోపాల్ రెడ్డి పాసింగ్ క్లౌడ్.. కానీ, పార్టీ ఎప్పుడు బలంగా ఉంటుంది. నేను మాత్రం ఎంపీగానే పోటీ చేయాలనుకుంటున్నా.

**బీజేపీపై నిందలు వేయడం సరికాదు: లక్ష్మణ్**

పార్టీ కార్యకర్తల కృషి, శ్రమతో మా కార్యకర్తలు రక్తాన్ని చిందిస్తున్నారు. అటువంటి బిజెపిపై ఇష్టానుసారంగా మాట్లాడడం సరైనది కాదు. జాతీయ స్థాయి నాయకుల ఆధ్వర్యంలో పార్టీలో చేరి.. ఇలాంటి నిందలు వేయడం సరైంది కాదు. రాజగోపాల్ రెడ్డికి పార్టీ జాతీయస్థాయిలో మంచి హోదాని కల్పించింది. ఆయన్ని గౌరవించి ఉన్నతమైన స్థానం కల్పించింది. అలాంటిది.. వ్యక్తిగతంగా ఇటువంటి ఆరోపణలు చేయటం సరైనది కాదు. తెలంగాణ ప్రజలు ఇదంతా చూస్తున్నారు.

## ఇది అభివృద్ధికి.. అహంకారానికి మధ్య యుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

నందు ప్రముఖ న్యాయవాది మల్లాది వాసుదేవరావు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరాభివృద్ధికి ఒక పెద్ద మనిషి అహంకారానికి మధ్య జరిగిన పోరు అని మంత్రి అన్నారు. కేవలం రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం జరుగుతున్న పోరాటంలో అభివృద్ధే గెలుస్తుందన్నారు. ఖమ్మం ప్రజలను నా కుటుంబ సభ్యుల వలె చూసా. ఇక్కడ ప్రజలు నా అన్నలు, తమ్ములు, అక్కా చెల్లెళ్ళు అని అన్నారు. నా రాజకీయ జీవితంలో ఇక్కడ కానీ, జిల్లా వ్యాప్తంగా కానీ పని చేసిన అధికారులైన, చిన్నా, సన్న ఉద్యోగులనైనా చాలా గౌరవంతో పలకరించానే తప్ప ఎప్పుడూ మాటలు తులనాడలేదన్నారు. ఇక్కడ ఒక నాయకుడు కాంగ్రెస్ అధికారంలోకి వేస్తే పోలీస్ లను జీప్ ల ముందు పరిగెత్తిస్తానంటూ మాట్లాడటం సిగ్గు చేటన్నారు. అప్పుడు అధికారం వచ్చేసినట్లు భావించడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. నన్ను ఖాసిం రజ్వీతో పోల్చడం హాస్యాస్పదం గా ఉందని, ఎక్కడ ఏ అన్యాయం చేశానో.. రజాకార్ల పాలన ఎప్పుడూ చేశానో చెప్పాలన్నారు. నువ్వు అన్న పదానికి దమ్ముంటే నిరుపించాలని తుమ్మలకు సవాల్ విసిరారు. నా నిజాయితీ, నా వ్యక్తిత్వం ప్రజలకు తెలుసు.. ఎవ్వరిని ఒక్క పైసా అడగలేదు.. ఎవరి దగ్గర ఏమి ఆశించలేదు.. కేవలం అభివృద్ధి, సంక్షేమం పై మాత్రమే దృష్టి పెట్టానని పేర్కొన్నారు. మిమ్మలని నమ్మిన వ్యక్తులను మోసం చేయడంలో మీకంటే దిట్ట ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు..? బిఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసింది మీకు.. ఒకప్పుడు నాపై ఓడిపోయిన వ్యక్తిని కేసీఆర్ దగ్గరకు తీసి మీకు మంత్రి పదవి ఇచ్చి, ఎమ్మెల్సీ ఇచ్చి, పాలేరు ఉప ఎన్నికలో నిలబెట్టి గెలిపించారు. ఏం తక్కువ చేసింది మీకు..? పదవులు అన్ని దర్జాగా అనుభవించి నేడు నిస్సిగ్గుగా బిఆర్ఎస్‌పై, ప్రభుత్వంపై ఎలా మాట్లాడగలుగుతున్నారని ప్రశ్నించారు. మీకు పాలేరు టికెట్ ఇవ్వలేదని కేసీఆర్‌ని తిడతావా.. మీకు టికెట్ ఇస్తే మంచి ప్రభుత్వం.. ఇవ్వకుంటే నిరంకుశ ప్రభుత్వమా..?గోదావరి జలాలతో పాలేరు ప్రజల కాళ్ళు కడుగుతా అన్న పెద్ద మనిషికి ఖమ్మం ప్రజల కాళ్ళతో ఏం పనో ఆయనకే తెలవాలన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ద్వారా నాన్న ప్రతి పుట్టిన రోజు వారి వయసు ఎంతో అన్ని లింబ్స్ ఉచితంగా అందిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా వాసుదేవ రావు పుట్టినరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. మల్లాది వాసుదేవ్ రావు అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, వెంకట్ రెడ్డి, కార్యదర్శి ముత్తయ్య, హరిబాబు, కొండల్ రావు, మేకల భిక్షమయ్య, వేములపల్లి వెంకటేశ్వరరావు, తవిడిశెట్టి హనుమంతరావు, పొట్ల శ్రీకాంత్, వల్లభనేని రామారావు, పగడాల నాగరాజు, కొండపల్లి శ్రీనివాస్, మాటూరి లక్ష్మి నారాయణ, రామ కృష్ణ, ధర్నా రావు, తాటిబండ రఘునందన్, కోటేశ్వర రావు, పాలడుగు నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

కరీంనగర్, అక్టోబర్ 25 (మనం బ్యూరో): కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్, బిజెపి వంటి దొంగల చేతిలో పెట్టొద్దని కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం ఉదయం కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం నగరంలోని కాపువాడలో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే ఇంటి పార్టీ బిఆర్ఎస్‌కే ఓటేయాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ రాకముందు అభివృద్ధి కుంటుబడిందన్నారు. ఎక్కడ చూసిన మట్టి రోడ్లు.. ఇరుకు రోడ్లు.. రోడ్లపై వంగిపోయిన కరెంటు స్తంభాలు దర్శనమిచ్చేవాన్ని అన్నారు. కాంగ్రెస్ పాలనలో శివారు కాలనీలకు ఆటో వాళ్ళు కూడా వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ అభివృద్ధికి నిధులు అడిగిన వెంటనే సిఎం వందల కోట్ల నిధులు కేటాయించారని, ఎక్కడ చూసిన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, హైదరాబాద్ తర్వాత కరీంనగర్‌ను రెండో నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీల అధిష్టానం ఢిల్లీలో ఉంటాయని,ఢిల్లీ , ఆంధ్ర పాలన పాలన మనకెందుకన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల అధిష్టానం ఢిల్లీలో ఉంటాయని, కెసిఆర్ ప్రభుత్వం మళ్ళీ అధికారం వస్తేనే అభివృద్ధి కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్, బిజెపిలు తోడు దొంగలని కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్, బిజెపిలకు ఓటేస్తే ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌లో శాంతిభద్రతలు దెబ్బ తింటాయని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి లో దుసుకు పోతుందని దానికి నిదర్శనమే కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్, ఐటి టవర్,మెడికల్ కాలేజ్, వెంకటేశ్వర టెంపుల్, ఇస్కాన్ టెంపుల్ అన్నారు. కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకుఓటేసి నిత్యం ప్రజల మధ్యలో ఉండి తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, డివిజన్ కార్పొరేటర్లు కోల మాలతి సంపత్ రెడ్డి, నేతికుంట యాదయ్య బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 : ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మిస్తోన్న రామ మందిరం ప్రారంభోత్సవానికి తేదీ ఖరారైంది. దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించి వచ్చే ఏడాది జనవరి 22న ఆలయాన్ని ప్రారంభించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. రామమందిరం ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం అందింది. ఈ మేరకు శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు ప్రధానిని ఢిల్లీలో కలిశారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆయన్ను ఆహ్వానించారు. వారి ఆహ్వానాన్ని ప్రధాని స్వయంగా అంగీకరించారు. మూడంతస్తుల్లో నిర్మిస్తున్న ఆలయం భవనం గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం డిసెంబర్ నాటికి పూర్తవుతుందని ఆలయ నిర్మాణ కమిటీ చైర్పర్సన్ నృపేంద్ర మిశ్రా ఇటీవల తెలిపారు. 2020 ఆగస్టు 5న ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్యలో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.

**ఎంతో అదృష్టంగా భావిస్తున్నా.. ప్రధాని ట్వీట్**

ఈ రోజు భావోద్వేగాలతో నిండిన రోజు. ఇటీవల శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అధికారులు నన్ను కలవడానికి నా నివాసానికి వచ్చారు. శ్రీరామ మందిర ప్రతిష్ఠాపన సందర్భంగా అయోధ్యకు రావాల్సిందిగా ఆయన నన్ను ఆహ్వానించారు. దీన్ని గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నా. నా జీవితకాలంలో ఈ చారిత్రాత్మక సందర్భాన్ని చూడటం నా అదృష్టం'' అని మోదీ ట్వీట్ చేశారు.

ప్రధానితో సమావేశం అనంతరం శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్రాయ్ మాట్లాడారు. 2024 జనవరి 22న ఆలయం గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. జనవరి 14న మకర సంక్రాంతి తర్వాత రామలల్లా ప్రతిష్ఠాపన ప్రక్రియను ప్రారంభించి, 10 రోజుల పాటు 'ప్రాణ ప్రతిష్ఠ' కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ ట్రస్టు నిర్ణయించినట్లు సమాచారం.

## వీడిన ఉత్కంఠ..

(మొదటిపేజీ తరువాయి)

ఆప్తుడు. నాకు కుడి భుజం లాంటి వాడు. సోదర సమానుడు. పార్టీ ఆలోచనలను గౌరవించి నర్సాపూర్ ఎన్నికలను తన భుజస్కందాల మీద వేసుకుని సునీత లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత తీసుకున్నందుకు సంతోషంగా వుంది. ప్రస్తుతం కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా కొనసాగుతున్న పార్లమెంటరీ స్థానం నుంచి మదన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ కీలక సభ్యులకు, కార్యవర్గానికి అభినందనలు. వారి సీనియారిటీని పార్టీ గుర్తించి గౌరవించినందుకు పార్టీ ముఖ్య కార్యవర్గాన్ని అభినందిస్తున్నాను. మెదక్ జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా కేవలం నర్సాపూర్లోనే కాకుండా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వారు పాపులర్ లీడర్. వివాద రహితుడు, సౌమ్యుడు మదన్ రెడ్డి సేవలను పార్టీ మరింత గొప్పగా వినియోగించుకోవాల్సి ఉంది. నాతో పాటు కలిసి సునీతకు నర్సాపూర్ నియోజకవర్గ బీఫామ్ ఇవ్వడం నాకు సంతోషాన్ని కలిగించింది. చిన్న చిన్న సర్దుబాట్లు చేసుకుంటూ కీలక సమయంలో ఐక్యంగా ముందుకు పోవడం ద్వారా మదన్ రెడ్డి పార్టీ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారు. వారికి నా ధన్యవాదాలు, అభినందనలు అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ బీఫాం అందజేసిన సమయంలో మదన్‌రెడ్డితో పాటు మంత్రి హరీశ్ రావు, తదితరులు ఉన్నారు.

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆరు స్థానాల్లో మాత్రమే ఇబ్బందులు ఉన్నాయని.. ఆ స్థానాలకు ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. కాంగ్రెస్‌లో చాలా మంది చేరుతున్నారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. నా సోదరుడు రాజగోపాల్ రెడ్డి చేరిక విషయం నాతో మాట్లాడలేదని.. అధిష్ఠానంతో చర్చించారని చెప్పారు. వామపక్షాలకు నాలుగు సీట్లంటే తక్కువేమీ కాదన్నారు. మిర్యాలగూడ స్థానాన్ని వామపక్షాలు అడిగాయని.. కానీ అక్కడ ఓటు ఎంతవరకు బదిలీ అవుతుందనేది చూడాలన్నారు. పొత్తులపై సాయంత్రానికి క్లారిటీ వస్తుందని చెప్పారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 70-80సీట్లు వస్తాయని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తనకు అధిష్ఠానం ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ చేస్తానని తెలిపారు. గతంలోనే కాళేశ్వరంపై విచారణ జరపాలని ప్రధానికి లేఖ రాశా. రాహుల్ గాంధీ పేరు చెప్పే అర్హత కేటీఆర్‌కు లేదు. రాహుల్ కుటుంబానికి ఇల్లు కూడా లేదు. ఇప్పుడు మీ ఆస్తులెంత కేటీఆర్ అంటూ వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు.

## మరో తొమ్మిది పార్టీలకు గుర్తుల కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)

ఆబాద్ పార్టీకి సిసి కెమెరా, విద్యార్థుల రాజకీయ పార్టీకి క్రికెట్ బ్యాట్, జన శంఖారావం పార్టీకి బెండకాయ గుర్తులను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు నచ్చకపోతే నోటా (నన్ ఆఫ్ ది ఎబౌ)కు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించిన విషయం విధితమే. ఈవిఎం యంత్రాలు, పోస్టల్ బ్యాలెట్ పత్రాల్లో 'నోటా' అని ఉండగా, సర్వీసు ఓటర్లకు ఇచ్చే పోస్టల్ బ్యాలెట్ పత్రాల్లో మాత్రం 'నన్ ఆఫ్ ది ఎబౌ' అని నమోదు చేయాలని స్పష్టం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీని నిమిత్తం స్వచ్ఛంద నైతిక నియమావళి (వాలంటరీ కోడ్ ఆఫ్ ఎథిక్స్)ని రూపొందించింది. సోషల్ మీడియా సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి పరిధిలోనే ఉండాలని పేర్కొంది. సామాజిక మాధ్యమాల్లో వచ్చే కథనాలు, వాణిజ్య ప్రచారాలను సైతం అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఆయా వ్యవహారాలను పర్యవేక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులుగా ఉన్న అంజు చందక్, రాజేష్ కుమార్ సింగ్, అపూర్వ సింగ్లను నోడల్ అధికారులుగా నియమించింది. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకరంగా ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు నోడల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు పంపిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## కాంగ్రెస్, బీజేపీ కుట్రలు పన్నుతున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

పన్నుతున్నాయని మండిపడ్డారు. ముఖీమ్ సహకారంతో సంగారెడ్డిలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఆయన కోరిక మేరకు సదాశివపేటలో ఇంటి స్థలాలు లేనివారికి స్థలాలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని స్పష్టం చేశారు. సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన జగ్గారెడ్డి.. ఏ ఒక్క రోజు కూడా నియోజకవర్గంలో పర్యటించలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



కొండపాక, అక్టోబర్ 25, మనం న్యూస్: కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం స్టేజి వద్ద ఆటో బైక్ ఢీ కొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. సిద్దిపేట నుండి మల్లాద్రి ద్విచక్ర వాహనంపై కుకునూరుపల్లి వెళ్తుండగా సిద్దిపేట నుండి చిన్నకిష్టాపూర్ వైపు వెళ్తున్న ఆటో వెనుక నుండి ఢీ కొనడంతో మల్లాద్రికి ఆటోలో ఉన్న రమణి, లక్ష్మిలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని వారికి ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు.

## పేదలకు భూములు ఇచ్చిన కాంగ్రెస్‌ను మరువద్దు

- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



చేర్యాల, అక్టోబర్ 25, మనం న్యూస్: గతంలో పేదలకు భూములు ఇచ్చిన కాంగ్రెస్‌ను మరువద్దని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం చేర్యాల పట్టణంలోని రేణుక గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో పేదలకు భూములు ఇచ్చిన కాంగ్రెస్‌ను మరువద్దన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఒక పదవి ఉన్న రెండవ పదవి కోసం ఎదురు చూస్తున్నాడని, ఇక్కడ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదన్నారు. స్థానికేతరున్ని స్థానికులు నమ్మొద్దని, దూర ప్రాంతాల నుండి వచ్చేది దోచుకెళ్లడానికే అన్నారు. కేసీఆర్ మన తెలంగాణ నిధులను దుబాయ్, అమెరికాకు దోచుకెళ్లాడని విమర్శించారు. కోట్ల రూపాయలతో పల్లా రాజేశ్వర్ రెడ్డి పంచడానికి వస్తున్నాడని, ఆ డబ్బంతా అవినీతి సొమ్మేనన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తపసాపల్లి, బొమ్మకూర్, లద్నూరు రిజర్వాయర్‌లు తాను కట్టించినవేనని ఏ ముఖం పెట్టుకొని కేసీఆర్ నేను ఈ డ్యామ్‌లు కట్టించానని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి దమ్ముంటే ఎన్నికల్లో నిలబడాలని డిమాండ్ చేశారు. స్థానికుడైన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని, వెంటనే చేర్యాల రెవెన్యూ డివిజన్‌ను తానే స్వయంగా ముందుండి డివిజన్ జిఓ కాపీని తీసుకువచ్చి ప్రజల ముందు ఉంచుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్‌రెడ్డి, జేఏసి చైర్మన్, కో చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, పురుమ ఆగంరెడ్డి, మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్‌రెడ్డి, కొమ్మూరి రాకేష్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, కౌన్సిలర్ చెవిటి లింగం, సందుల సురేష్, తుమ్మలపల్లి సంజీవులు, ముత్యాల యాదగిరి, వెలుగల రఘువీర్, బద్దిపడగ శ్రీనివాస్‌రెడ్డి, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ము రవి, మంజ మల్లేశం, నందిగామ రాకేష్, కృష్ణ, దాసరి శ్రీకాంత్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటింగ్ యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్




సిద్దిపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ ప్రతినిధి: శాసనసభ సాధారణ ఎన్నికల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఓటింగ్ యంత్రాలు, వివి ప్యాటల్‌ల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ బృంద ప్రధాన అధికారి అయోధ్యరెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారులు, సెక్టార్ అధికారులకు వివి ప్యాట్ మిషన్‌లు, బ్యాలెట్ మిషన్, కంట్రోల్ యూనిట్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ ప్రారంభించడానికి ముందు మాక్ పోలింగ్ నిర్వహణ, ఈవియం, వివిప్యాట్‌ల కనెక్షన్‌లు, బ్యాలెట్ యూనిట్లను సెట్టింగ్ చేసుకోవడం వంటివాటితోపాటు అవన్నీ సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం యంత్రాలకు సంబంధించిన మ్యానువల్స్‌పై సంపూర్ణ అవగాహనతో సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సక్రమంగా అమర్చి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక, గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్ఓలు గరిమా అగ్రవాల్, బన్సీలాల్, రమేష్, బాబు, బెన్‌షాలం, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి , ఎన్నికల సూపరిండెంట్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్యాయం పేరుతో మోసం చేసిన బిఆర్ఎస్

- ఎంపిగా ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గానికి ఏం చేశాడో చెప్పాలి
- మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తా
- దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు





దుబ్బాక, అక్టోబర్ 25, మనం న్యూస్: సబ్బండ వర్గాలకు సమన్యాయం చేస్తానంటూ మోసం చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. బుధవారం రోజున చేగుంట మండలం చందాయిపేట, కసాన్‌పల్లి, అనంతసాగర్, ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీల సంఖ్య అధికంగా ఉందని, కానీ ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయకుండా



కుటుంబ పాలనకే కేసీఆర్ అంకితమయ్యాడన్నారు. ఎన్నడూ లేని విధంగా ఎన్నికల ముందే మద్యం టెండర్లు వేసి అక్రమంగా ఆస్తులు సంపాదించుకుంటున్నాడన్నారు. ప్రతి ఇంటికి రూ. 2016 పింఛన్ ఇస్తున్నానంటూ గొప్పలు చెప్పుకుంటూ రూ.24 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాడని, కానీ మద్యం ద్వారా ప్రతి నెల రూ.55 వేల కోట్లు వెనుకేసుకుంటున్న సంగతి ప్రజలు మర్చిపోతున్నారన్నారు. ప్రతి ఒక్క నాయకుడు జై తెలంగాణ అనే ఉద్యమం నుండే పుట్టారని గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఎంతో మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్క కుటుంబానికి కూడా తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యోగం ఇవ్వలేని స్థితిలో ఉన్న దద్దమ్మ పార్టీ ఏదంటే కేవలం బిఆర్ఎస్ పార్టీయే అన్నారు. అంతేకాకుండా తాను గెలిచిన నుండి చేగుంట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచానని, చేగుంట నుండి మక్కరాజ్‌పేట మీదుగా బిటి రోడ్డు, చేగుంట బ్రిడ్జి కింద ఓఆర్ఆర్ రోడ్డు వేశానన్నారు. కానీ ఎంపి ప్రభాకర్‌రెడ్డి గెలిచిన ఇన్నేళ్లలో ఏ ఒక్క గ్రామానికైనా వచ్చాడా అని ప్రశ్నించారు. అంతేకాకుండా రెడ్డిపల్లి గ్రామానికి రోడ్డు లేక రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దళిత బిడ్డలు చనిపోతే కనీసం పరామర్శించలేని వ్యక్తి నేడు ప్రజలను ఎలా గుర్తు పెట్టుకుంటాడో తెలుసుకోవాలన్నారు. నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తాను తప్ప రాజకీయ లబ్ధి కొరకు ప్రాకులాడనన్నారు. తాను చేసిన రెండున్నర సంవత్సరాల పాలనలో ఏ ఒక్క కాంట్రాక్టర్ దగ్గర తలవంచక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, అందరిలా కమీషన్‌లు తీసుకోలేదని గుర్తు చేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కువ మంది చనిపోయిన జనాభా ఎక్కడ అంటే, కేవలం తెలంగాణలో మద్యానికి బానిసై చనిపోయారన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనకు ఢిల్లీలో పెద్ద పెద్ద నాయకులు తెలుసని చెప్పడం సిగ్గుచేటని, అన్నీ తానే చేస్తున్నానని చెప్పడం సరైంది కాదన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో దుబ్బాక నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశాడో ఒక్కసారి ప్రజలకు చూపించాలన్నారు. కానీ నేను సొంత ఖర్చులతో కానిస్టేబుల్ శిక్షణ, టెట్, యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించి ఆదుకున్నానని, నేను నిర్వహించిన దాంట్లో ఎంతోకొంత మందికి ఉద్యోగాలు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరోమారు మీ బిడ్డగా నన్ను ఆశీర్వదిస్తే అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుకై దుబ్బాక నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలే నా గెలుపుకు నాంది అని, కార్యకర్తలు లేకుంటే ఏ నాయకుడు గెలవడని గుర్తుంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వంశీనాథ్, భూపాల్, వెంగల్‌రావు, రఘువీర్, కర్నె పాండు, ఆయా గ్రామాల బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారెంటీ స్కీంలు తక్షణమే అమలు చేస్తాం

- నాయిని రాజేందర్ రెడ్డి





హనుమకొండ, అక్టోబర్ 25, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం రాగానే మాహలక్ష్మి, రైతు భరోసా, గహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీంలను తక్షణమే అమలు చేస్తామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని, అధికారం కోసం వీరు ఎంతకైనా తెగిస్తారని, తొమ్మిది నర సంవత్సరాలల్లో చేయనిది ఎప్పుడు ఏం చేస్తారో ప్రజలు, విద్యావంతులు మేధావులు గమనించాలని నాయిని రాజేందర్ రెడ్డి ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్ధాలు మాయమాటలతో పరిపాలన కొనసాగిస్తున్నారు. వినయ్ భాస్కర్ నువ్వు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాజీపేటకు బస్టాండ్ జూనియర్ కాలేజి కావాలని కొట్లాడినవు కదా మరి ఇప్పుడు మీ ప్రభుత్వమే కదా అధికారంలో ఉంది మరి ఎందుకు నువ్వు తేలేక పోయావు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం రాగానే మాహలక్ష్మి, రైతు భరోసా, గహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీంలను తక్షణమే అమలు చేస్తాము, కాంగ్రెస్ పార్టీ ఏదయితే చెబుతుందో అది ఖచ్చితంగా చేస్తుంది ఇది వరకు చేసాము ఇప్పుడు చేస్తాం కాబట్టి ప్రజలందరు మోసపూరిత బిఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, టి మానస, టి మధు, మహమ్మద్ అంకుష్, ఇప్ప శ్రీకాంత్, గరిగె శివ, బొబ్బిలి నాగరాజు, బాలకష్ణ, నికుంజన్, మహమ్మద్ బిలాల్, కిరణ్, హుస్సేన్, బంక సంపత్, అంబెద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షులు టి సుధాకర్, పి ఆంజనేయులు, నాగపురి లలిత, రంగు సుధీర్, ఆరూరి సాంబయ్య, కె సమ్మయ్య, ఫ్రాన్సిస్ రెడ్డి, సయ్యద్ అఫ్సర్, మహమ్మద్ అఫ్జల్, నసీం జహాన్, క్రాంతి భరత్, తాళ్లపల్లి మేరీ, బంక సరళ, గుంటి స్వప్న, పల్లకొండ సతీష్, నాయిని ఉదయ్ రెడ్డి, మేకల ఉపేందర్, నవీద్, గుర్రం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఇస్తుంది
- స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



వేలేరు, అక్టోబర్ 25, మనం న్యూస్ : వేలేరు మండల పరిధిలోని మల్లికుదుర్ల, గుండ్ల సాగరం గ్రామాలలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఆరు గ్యారెంటీ లను తప్పకుండా అమలు చేస్తామని ఆ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డు.

1) మహాలక్ష్మి పథకం : మహిళలకు ప్రతీ నెల రూ. 2500/, కేవలం రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం,

2) రైతు భరోసా పథకం : ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి రూ. 15,000/, రూ. 12,000/ వ్యవసాయ కూలీలకు, వరి పంటకు క్వింటాల్ కు రూ. 500 బోనస్,

3) గహ జ్యోతి పథకం : ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్,

4) ఇందిరమ్మ ఇళ్ల పథకం : ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం,

5) యువ వికాసం పథకం : విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్,

6) చేయూత : వద్దులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4,000 పింఛన్, పేదలకు 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పార్టీ విస్నూర్ హరిజన కాలనీ నాయకులు

పాలకుర్తి, అక్టోబర్ 25, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గ్రామంలో ప్రజలు ఆదరిస్తూ పూర్తి మద్దతును ప్రకటించి పార్టీలో చేరుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. బుదవారం మండలంలోని విస్నూర్ హరిజన కాలనీ చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు ఆరూరి ప్రవీణ్, క్రిష్ణ, ముల్కలపల్లి స్వామి, బుర్క శ్రీను, క్రిష్ణ, కోటేశ్వర్, మంద ఉదయ్ తదితర నాయకులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారయణ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసి చూపిస్తుందని అన్నారు. 500 కే వంట గ్యాస్ సిలిండర్, వద్ధాప్య పెన్షన్ 4116, ప్రతి మహిళకు 2500, ఆర్టీవో సి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్తు వినియోగం సౌకర్యం, రైతు బంధు క్రింద 15000 అందించే పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం చేసి అమలు చేస్తుందిని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలు



సైనికుల పనిచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి గౌడ్,మూత్తరం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, పార్టీ నాయకులు నీరటి చంద్రయ్య, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సోమిరెడ్డి, వార్డు మెంబర్ ఈరెంటి ఎల్లయ్య, గ్రామ నాయకులు ఉపేందర్, యాకయ్య, కొమురయ్య, యాదగిరి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ బలగాల ఫ్లాగ్‌మార్చ్



చిన్నకోడూరు, అక్టోబర్ 25, మనం న్యూస్: శాంతిభద్రతల విషయంలో ప్రజలకు విశ్వాసాన్ని కల్పించేందుకు పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్వేత ఆదేశాల మేరకు అడిషనల్ డిసిపి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రక్షణలో భాగంగా ప్రజలకు భరోసా కల్పించేందుకు సాయుధ పోలీస్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. బిఎస్ఎఫ్ డిఎస్పి రాథోర్, ఏసిపి సురేందర్ రెడ్డి, సిఐ చేరాలు, ఎస్ఐ సుభాష్ గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ



కొండపాక, అక్టోబర్ 25, (మనం న్యూస్): కొండపాక మండలం దుద్దెడ టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. బుధవారం సాయంత్రం సుమారు అర కిలోమీటరు దూరంలో వాహనాలు నిలిచాయి. బతుకమ్మ దసరా పండుగల నేపథ్యంలో సొంత గారమాలకు వెళ్లిన వారు తిరిగి హైదరాబాద్‌కు ప్రయాణం కావడంతో వాహనాల రద్దీ పెరిగింది. టోల్ ప్లాజా వారు వాహనాల రద్దీని తగ్గించేందుకు కౌంటర్లను పెంచి చర్యలు చేపట్టారు.

## ఆదర్శనగర్‌లో రెండు ఇండ్లలో చోరీ బంగారం నగదు అపహరణ



కాటారం, అక్టోబర్ 25, మనం న్యూస్ : జయశంకర్ భూ పాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శనగర్ లో సోమవారం రాత్రి సుమారు 9 నుండి 10:00 గంటల మధ్యలో తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో దొంగలు పడి 20 వేల నగదు, ఐదు తులాల బంగారం ఎత్తుకెళ్లిన దొంగలు సద్దుల బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా రేపాల వేణుగోపాల్ కుటుంబం మరియు అంగన్వాడీ టీచర్ శ్రీలత రెడ్డి ల కుటుంబాలు తమ ఇండ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లడంతో గమనించిన దొంగలు చోరీకి పాల్పడినట్లుగా తెలుస్తుంది. అది కూడా ఒంటరిగా ఉ న్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగలు పలు దొంగతనాలకు పాల్పడుతున్నారు సీసీ టీవీలో



రికార్డయిన దశ్యాలు, క్లూస్ టీం రంగంలోకి దిగి సాక్షాదారాలను సేకరించే పనిలో నిమగ్నమ య్యారు. కాటారం ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కాటారం పోలీసులు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

- నిజాయితే మా మార్గంగా - అభివద్దే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న - ఆశీర్వదించండి
- బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ

హనుమకొండ, అక్టోబర్ 25, మనం న్యూస్ : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ బుధవారం హనుమకొండ సుబెదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో వాకర్స్‌ని కలిసి ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కి అవకాశం కల్పించి డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటుకు సహకరించాలని వాకర్స్ ని అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలంటే రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిందే, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి క్షేత్రస్థాయిలో చాలా బలంగా ఉంది ఈసారి ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యం, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలందరి అభివద్ధి కోసం మౌలిక వసతులు కల్పిస్తూ మరోవైపు సంక్షేమ ఫలాలు అందిస్తుంటే కేసీఆర్ మాత్రం కుట్ర రాజకీయాలతో అధికార దుర్వినియోగం చేస్తున్నాడు. కాంగ్రెస్– బిఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలతో టికెట్ల పంపిణీ నుండి గెలిచాక పార్టీ మార్పు వరకు అన్ని అంశాల్లో ముందస్తు అవగాహనతోనే ప్రజల ముందుకు వస్తున్నారు కాకతీయుల రాజధాని హనుమకొండ నగరం నిఖబ్జాదరులకు అడ్డాగా మార్చిన ఘనత ఇక్కడి ప్రజాప్రతినిధులది. బిజెపి కార్యకర్తలు అందరూ మరింత ఉత్సాహంతో ఎన్నికల సమరంలో పార్టీ గెలుపు కోసం అవిశ్రాంతంగా కషి చేసి బిజెపిని అధికారం దిశగా నడిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, బిజెపి నాయకులు మట్ట రాజశేఖర్ రెడ్డి, గుజ్జుల మహేందర్ రెడ్డి, కే విజయలక్ష్మి, మునిగల పద్మ, పుల్యాల రవీందర్ రెడ్డి, పెద్ది మహేందర్ రెడ్డి, చల్లా జైపాల్ రెడ్డి, మందాటి వినోద్, నాను నాయక్, వలబోజు శ్రీనివాస్, నర్మెట్ట శ్రీనివాస్, కురిమిండ్ల సధి, మధుచంద్ర యాదవ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.







## శ్రద్ధాంజలి ఘటించిన కొండేటి శ్రీధర్



వర్ధన్నపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ : వర్ధన్నపేట నియోజకవర్గ జిడబ్ల్యుఎంసీ 3 వ డివిజన్లో నలంద విద్యా సంస్థల చైర్మన్, వరంగల్ జిల్లా వడుప్స అధ్యక్షులు బొల్లం కనకయ్య, బొల్లం రాజేందర్ తండ్రి బొల్లం కాటయ్య మరణించగా వారి పార్థీవదేహానికి వర్ధన్నపేట మాజీ శసనసభ్యులు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీధర్ తోపాటు డివిజన్ అధ్యక్షులు వడ్డేమను కోట తిరుపతి, పల్లం భాస్కర్, లింగమూర్తి, కట్టయ్య తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన 8 కుటుంబాలు



నర్సంపేట రూరల్, అక్టోబర్ 25, మనం న్యూస్ : దుగ్గొండి మండలం మందపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మొత్తం 8 కుటుంబాలు బుధవారం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరినారు. చేరిన వారిలో బడ్ల బ్రహ్మాచారి, బడ్ల రాజేష్, పోతుల సూరయ్య, మనోజ్ కుమార్, కూనమల్ల మల్లయ్య, బొమ్మెన రాజయ్య, బూర్గుల కిషన్, రావు, బూర్గుల రాజబాబు ఉన్నారు. వీరిని మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు, క్లస్టర్ బాధ్యతలు మండల నాయకులు కంచరకుంట శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- సమావేశంలో మాట్లాడుతూన్న రవీందర్ రెడ్డి



చెన్నారావుపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ : చెన్నారావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సర్పంచ్ కుండే మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయిడి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు బంధు, రైతు రుణమాఫీ, రైతు భీమ, మతి చెందితే 5 లక్షల ఇన్సూరెన్స్, దళితులకు దళిత బంధు, డ్రిబ్జి నిర్మాణం కోసం నిదులు మంజూరు, ఎల్ఓసి లు, సీఎం రిలీఫ్ ఫండ్స్, సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డయాలసిస్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, సెంట్రల్ లైటింగ్స్, మెడికల్ కలేజ్ లాంటివి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించిన వాటి గురించి ప్రజల్లోకి ముఖ్య కార్యకర్తలు తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 సంవత్సరలలో చేసిన అభివద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించి మన నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని రెండవ సారి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కోర్డినేటర్ బుర్రి తిరుపతి, జిల్లా కోఆఫన్ సభ్యులు రఫీ, జిల్లా రైతు కోర్డినేటర్ తుటి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, వార్డు సభ్యులు బండి ఉపేందర్, రాసమల్ల సతీష్, గట్ల రాంబాబు, రమేష్, ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



ములుగు కమలాపూర్, అక్టోబర్ 25, మనం న్యూస్ : మంగపేట మండల కమలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా పున్నారావు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు చింతా పరమాత్మ తల్లి ఇటీవల స్వర్గస్తులవ్వగా బుధవారం వారి దశదినకర్మకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్, రాష్ట్రా నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మౌనం వెనుక ‘మతలబు’ ఏమిటీ..?

- కేటీపీపీలో దొంగలను కాపాడుతున్నదెవరు..
- ఐదు నెలలు కావస్తున్నా నత్తనడకన విచారణ..
- పగడ్బందీగా నిఘా ఉన్న కేటీపీపీ లో ఇంటిదొంగలు బయటపడినా పట్టించుకోని ఉన్నతాధికారులు



జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 25, మనం ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కేటీపీపీ లో విలువైన సామాగ్రి మాయమైన సంఘటనపై మౌనం వహించడం వెనుక ‘మతలబు’ ఏమిటని జిల్లాలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలు ఈ సంఘటనలో దొంగలను కాపాడుతున్న దెవరోననే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఐదు నెలలు కావస్తున్నా కేసులో పూర్తిస్థాయిలో పురోగతి సాధించలేకపోవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. పగడ్బందీగా నిఘా ఉన్న కేటీపీపీ లో రూ. 82 లక్షల విలువైన వస్తువులు మాయం కావడం, అవి మాయం చేసింది ఇంటిదొంగలేనని బయటపడినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపగా, పోలీసుల విచారణలో మరో 11 మంది ఇంటి దొంగలు బయటపడ్డారు. వారిపై కేసు నమోదై ఇరవై రోజులు కావస్తున్నా, ఇంతవరకు అరెస్టు చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఐదు నెలలక్రితమే చోరీ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ 1100 వందల మెగావాట్ల విద్యుత్ కేంద్రంలో సుమారు ఐదు నెలల క్రితం భారీ చోరీ జరిగింది. ప్రాజెక్ట్ స్టోర్ రూమ్ లో రూ.82 లక్షల విలువచేసే మెటీరియల్ చోరీకి గురైనట్లు అధికారులు అప్పటికే ఆలస్యంగా గుర్తించారు. ఈ విషయం జెన్‌కో సీఎండీ దష్టికి వెళ్లడంతో సీరియస్ గా తీసుకున్నారు. గత జూన్ 6 న జెన్‌కో అధికారులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. కేటిపీపీ డీఈ నుండి ఆర్టిజన్ వరకు అప్పట్లో 60మంది ఉద్యోగులను పలుమార్లు విచారించారు. ఈ క్రమంలో కేటీపీపీకి సంబంధించిన కొన్ని పరికరాలు చెల్పూర్ లోని కళ్యాణి ఇంజనీరింగ్ వర్క్ షాప్ లో లభ్యం కాగా షాపు యజమానితో పాటు విక్రయించిన అధికారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. అప్పట్లో లభ్యమైన షాపు యజమాని ఫోన్ కాల్ డేటా ఆధారంగా మరో 11 మంది ఉద్యోగులపై కేసు నమోదు అయ్యింది. అయితే ఈ సమాచారం తెలుసుకున్న కేటీపీపీ ఉద్యోగులు సంబంధం లేని విషయంలో అధికారులపై అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కు తరలించడంపై కేటిపీపీ ఉద్యోగులు అప్పట్లో విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. కేసుకు సంబంధించిన విచారణ పోలీసులతో కాకుండా జెన్‌కో విజిలెన్స్ అధికారులతో చేయించాలని వారు డిమాండ్ చేశారు. విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులకు అధికారులు సిఎల్ వేయడం కూడా జరిగినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. లక్షల్లో వేతనాలు తీసుకుంటున్న అధికారులకు, ఉండేందుకు ఇల్లు, ఉచిత కరెంటు ఏసి సౌకర్యం, స్వచ్ఛమైన గోదావరి జలాలు, మెడికల్ అలవెన్స్ ఇస్తున్నప్పటికీ ఇలాంటి దొంగతనానికి పాల్పడి తిన్నింటి వాసాలు లెక్కపెట్టినట్లు చేయడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. వారి పనితీరు దొంగలుగా మారి విలువైన సామాగ్రిని తస్కరించడం వారి స్వార్ధ బుద్ధికి నిదర్శనంగా మారిందనే గుసగుసలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇదంతా ఇంటర్నల్ ఆడిట్ లో బయటపడడం, గణపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కావడంతో ఈ తతంగం అంతా వెలుగు చూసింది. ఏదీ ఏమైనా ఈ దొంగతనం కేసులో ఆ పదకొండుమందిని ఎందుకు అరెస్టు చేయడం లేదు, విచారణ ఎందుకు ముందుకు కదలడం లేదనే దానిపై విమర్శలు ఊపందుకున్నాయి. ఈ విషయమై భూపాలపల్లి డీఎస్పీ ని వివరణ కోరగా విచారణ జరుగుతుందని కొట్టిపారేశారు.

## బిఆర్ఎస్‌ను ఓడించడం ఎవరితరం కాదు

- కాంగ్రెస్ పార్టీ 34,36 వ డివిజన్ల అధ్యక్షులు బిఆర్ఎస్ లో చేరిక
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్, అక్టోబర్ 25, మనం న్యూస్ : కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేస్తున్న అభివద్ధిపై ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ 34 వ డివిజన్ అధ్యక్షులు పరిమిల్ల బిక్షపతి, 36 డివిజన్ అధ్యక్షులు ఎస్కె సోహిల్ బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే నరేందర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ గత పాలకులు వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివద్ధిని వెనుక పడేశారని ప్రజల అభివద్ధికి నియోజకవర్గ అభివద్ధికి ఏమాత్రం తోడ్పాటునందించలేదన్నారు. ప్రజలను అడ్డం పెట్టుకొని వారి వ్యక్తిగతంగా సంపాదించుకున్నారే తప్ప ఏనాడు నియోజకవర్గం బాగు కోరలేదన్నారు. తాను ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ అవసరాలు తెలిసిన వ్యక్తిగా ఒక నిరుపేదకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మునుపెన్నడూ చూడని విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అభివద్ధి చేసి చూపించానన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ డివిజన్‌కు అధ్యక్షులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులే నేడు ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ నాయకత్వన తాను చేస్తున్న అభివదికి సంపూర్ణ మద్దతు తెలపాలని వారు బిఆర్ఎస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటానని సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వరంగల్ నగరంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అభివద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ ఫలాలు నిరుపేదలకు ఉపయోగకరంగా ఉన్నాయని వరంగల్ జిల్లా కేంద్రం తీసుకురావడం, కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 1250 కోట్లతో నిర్మించడం, వరంగల్ బస్టాండ్ రోడ్లు డ్రైనేజీ డబుల్ బెడ్ రూములు అనేక సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తున్న కేసీఆర్, ఎమ్మెల్యే నరేందర్ చేస్తున్న అభివద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని చేరినట్టు వారు చెప్పారు ఎమ్మెల్యే నరేందర్ అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, ఎండి పుర్ఖాన్, బిఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, శర్ఫొద్దీన్, భూపాల్, సురేష్, యాకయ్య, అధ్యక్షుడు గుల్బర్, అక్బర్, సురేష్, రాంకీ, లడ్డు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్‌లో చేరికలు



నర్సంపేట రూరల్, అక్టోబర్ 25, మనం న్యూస్ : నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లే గ్రామం కాకిపడగల సమాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ చేరారు. చేరిన వారిలో సాంభరాజు, రవి కుమార్, భూమయ్య, సారయ్య, రాజు, మునేష్, శ్రీనివాస్, హనుమంతు, నాగరాజు, బద్రి, సదయ్య, సాగర్, సురేష్, శ్రీకాంత్, ప్రశాంత్, రంగయ్య, శేఖర్, రాజ పోశాలు, రాకేష్, భరత్, చిన్న పోశాలు, హనుమంతు, లక్ష్మయ్య, నాగరాజు, చిన్న సారయ్య, తిరుపతి, అరవింద్, ఎల్లయ్య, దేవేందర్, శ్రీను, కమల్ ఉన్నారు. వీరిని స్థానిక, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వడ్డెర కులస్తుల ఆందోళన



వర్ధన్నపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ : వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణం వడ్డేర కులస్తుల స్మశాన వాటికలో గోరీలు తొలగించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వడ్డెర కులస్తులు ఆందోళన చేశారు.

## కాళేశ్వరం చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 25, మనం ప్రతినిధి : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉండాలని కోరారు. మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50 వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు తగిన ఆధారాలను చూపాలని, లేనట్లయితే నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతముగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని వారు తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ నర్రా వెంకటరమణారెడ్డి



నర్మెట్ట, అక్టోబర్ 25, మనం న్యూస్ : మండలంలోని వెల్దండ గ్రామంలో దుర్గామాత ఆలయనికి సర్పంచ్ నర వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు బుధవారం శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలంతా నీటి బిందెలతో ఆలయాన్ని జలాభిషేకం, పంచామత అభిషేకం నిర్వహించారు. త్వరగా పూర్తి చేస్తామని ప్రజా ప్రతినిధుల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 25, మనం ప్రతినిధి : ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ రోజు చేయవలసిన విధులపై సెక్టోరల్ ఆఫీసర్స్, మాస్టర్ ట్రైనర్స్, నోడల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనలపై అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, నిబంధనల మేరకు పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అర్డిఓ రమాదేవి, నోడల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, సెక్టోరల్ అధికారులు, ఎంపిడిఓలు, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని అతిక్రమించిన పోస్టులపై చర్యలు

సూర్యాపేట, అక్టోబర్ 25, (మనం ప్రతినిధి): ఎన్నికల నియమావళిని అతిక్రమించిన పోస్టులపై చర్యలు తప్పవని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం శాసన సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మిడీయా సెంటర్, సర్టిఫికెషన్ అండ్ మానిటరింగ్ సెల్‌లను ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఎంసిఎంసి సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలకు సంబంధించి ఎప్పటికప్పుడు మిడీయాకు సమాచారాన్ని అందించడం జరుగుతుందని, చెల్లింపు వార్తలు, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం, అభ్యర్థి ప్రచార వ్యయాన్ని లెక్కించడం, సోషల్ మిడీయాలో పార్టీల నాయకులకు సంబంధించి ప్రకటనలపై తక్షణమే స్పందించడం, షాటిలైట్ చానెల్స్‌లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని, వార్తా పత్రికలు, ఈ పేపర్‌లు, టెలివిజన్ చానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్ వర్క్స్ వచ్చే సందేశాలను, ఇతర ఆడియో, విడియోలను ఎంసి ఎంసి నుండి అనుమతిని ముందస్తుగా తీసుకున్న తర్వాతే విడుదల చేయాలన్నారు. బ్యాంక్ లావాదేవిల మానిటరింగ్ సెల్ నందు బ్యాంక్ సిబ్బంది డిజిటల్ లావాదేవిలపై రోజువారి ఖాతాల వివరాలను, ఎక్కువ మొత్తంలో డబ్బును జమాచేయడం, వేరొకరికి పంపించడం, డ్రా చేయడం వంటి చర్యలను ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ నాగేశ్వర్రావు, ఎల్‌డిఎం బాపూజీ, డిపిఆర్ఓ రమేష్‌కూమార్, ఈఐఈ మల్లేశం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు**

ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్టుల వద్ద 24/7 నిరంతరం తనిఖీలు చేపట్టాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎన్నికల నియమావళి మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో నోడల్ అధికారులు, సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్‌సిసి, ఎఫ్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి, విఎస్‌టి టీమ్‌లను ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరు ఒక్కరు ఎన్నికల నియమాళి ఉల్లంఘనలు పాల్పడకుండా ఉండాలని, ఈవిఎంల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి అయిందని, రెండవ, మూడవ ర్యాండమైజేషన్‌ను త్వరలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నాలుగు నియోజకవర్గాలలో పిడబ్ల్యూడి ఓటర్స్, వయో వృద్ధులకు బిఎల్ఓలు 12డి దరఖాస్తులను అందించాలని, నవంబర్ 8వ తేదిలోపు ఈ దరఖాస్తులను పంపిణి చేయాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్, వెబ్ కాస్టింగ్, ఎఎంఎఫ్, బిఎంఎఫ్‌లను పోలింగ్‌కు ఏడు రోజుల మందుగానే సరి చూసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులలో ఉన్న అధికారులు కార్యస్థానాన్ని వదిలి వెళ్లకూడదని అందుబాటులో నిరంతరం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జి వెంకటేశ్వర్లు, జిల్లా నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



హుజూర్‌నగర్, అక్టోబర్ 25, (మనం న్యూస్) : పట్టణంలోని జేకే ఆసుపత్రిలో పాముకాటుకు గురైన పేషెంట్‌కు బి పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ ఆర్ఎంపీ సిద్దుతో మాట్లాడి హస్పిటల్ వద్దకు పంపి బి- పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు ఆర్ఎంపీ సిద్దును అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వ మాట్లాడుతూ. రక్తదానం ప్రాణదానంతో సమా నామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తం దానం చేయాలని కోరారు.

## మాదిగల విశ్వరూప మహసభను విజయవంతం చేయాలి

- ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి మాదాసు గోపి



హుజూర్‌నగర్, అక్టోబర్ 25, (మనం న్యూస్) : మాదిగ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి అమలు చేయాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి పిలుపునిచ్చారు. బుధవారం విశ్వరూప మహసభ కరపత్రాన్ని స్థానికంగా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీజేపీ మాదిగలకు ఇచ్చిన హమీని నెరవేర్చకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. విశ్వరూప మహసభకు అధికసంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు మహేష్, శశి, యాకూబ్, వంశీ, లక్కి, ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి చెందాలంటే బిజెపి గెలిపించాలి : సంకినేని



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 25, (మనం న్యూస్): సూర్యాపేట జిల్లా అభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని 05, 29, 43వ వార్డులకు చెందిన పలువురు వివిధ పార్టీల కార్యకర్తలు బిజెపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పేట ప్రజల చిరకాల కోరికైన రైల్వేలైన్‌ను ఆమోదించేందుకు సిద్ధంగా ఉందని, నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని, యువతకు లక్ష ఉద్యోగాలను కల్పించడం కొరకు ఐటి హబ్, పరిశ్రమలను తీసుకుని వస్తామని, హైదారాబాద్ నుండి విజయవాడ జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా మారుస్తామని, ఇంకా మరిన్ని అభివృద్ధి పనులు జరగాలంటే బిజేపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



తిరుమలగిరి, అక్టోబర్ 25, (మనం నూస్) : మండల కేంద్రంలోని పాత గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కూమార్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నవ రాత్రుల పూజలు ముగించుకుని డప్పుదరువులు, కోలాట నృత్యాలతో ఊరేగింపుగా అమ్మవారిని తీసుకుని నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, నాయకులు కొమ్మినేని సతీష్‌కూమార్, భాస్కర్, నాని, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీ ఎన్నిక



తిరుమలగిరి, అక్టోబర్ 25, (మనం న్యూస్) : మండల పరిదిలోని మామిడాల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బూతు కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ ఎన్నికల సమరానికి ప్రతి కార్యకర్త సిద్ధంకావాలని, పార్టీ టికెట్‌ను ఎవరికి కేటాయించిన సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హస్తం పార్టీ గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ బిజేపిల నుండి పలువురు కాంగ్రెస్ కండువ కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అంబేద్కర్, జమ్మిలాల్, భాస్కర్, శ్రీను, లింగన్న, అబ్బాస్, యాకయ్య, మహేష్, శేఖర్‌రెడ్డి, సురేష్, తరుణ్, యశ్వంత్, పార్టీలో చేరిన వారిలో కృష్ణ, పాపయ్య, గంగాధరి హన్మంత్, అశోక్, లక్ష్మీ నర్సయ్య, సతీష్, ఎర్ర స్వామి తో పాటు 20 కుటుంబాలు పార్టీ కండువ కప్పుకున్నాయి.

## ఓపెన్ ఐస్ సోసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



హుజూర్‌నగర్, అక్టోబర్ 25, (మనం న్యూస్) : ఓపెన్ ఐస్ సోసైటి ఆధ్వర్యంలో నిరుపేద వృద్దులకు, రోడ్డు వెంబడి నివసించే వారికి చలికాలం దృష్ట్యా చలినుండి రక్షణ పొందేందుకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. భౌనగిరి జిల్లాకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి వారి తల్లి జ్ఞాపకార్థం రూ. 10వేలు విలువ చేసే దుప్పట్లను అందజేసినట్లు ఓపెన్ ఐస్ సోసైటి కార్యదర్శి సులువ శ్రీను తెలిపారు. ఓపెన్ ఐస్ సోసైటి ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ ఐస్ సోసైటి సభ్యులు మహేష్, సతీష్, చందు, రవీందర్, శివ, శ్రీనివాస్, కృష్ణ, రాంబాబు, రమేష్, నాగయ్యలు పాల్గొన్నారు.

# బిఎస్పీలో భారీగా చేరికలు



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 25, (మనం న్యూస్) : అభివృద్ధి పేరుతో అరచకాలు చేస్తు, ప్రజలను మభ్యపెడుతున్నారని బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో బిఎస్పీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రకులాల కాలం చెల్లిందని, 80 శాతానికంటే ఎక్కువగాఉన్న బహుజనులలో తమకు రాజ్యాధికారం దక్కాలనే తలంపుతో, బిఎస్పీలో చేరుతున్నారని, ఎంతకాలం అగ్రకులాల ఆధిపత్యంలో మగ్గాలని, ఇకనైన బహుజనులంతా ఏకమై శాసనాలు చేసే దిశగా అడుగులు వెయ్యాలన్నారు. కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా తమను భావించి పెత్తనం చేసే రోజులు చెల్లాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట మండలం రామచంద్రపురం, కేటి అన్నారం గ్రామాలకు చెందినకార్యకర్తలు, పట్టణంలోని 8వ వార్డు, పిఎస్సార్ సెంటర్‌కు చెందిన కార్యకర్తలు పలువురు బిఎస్పీ కండువ కప్పుకున్నారు. అనంతరం 48వ వార్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. 23వ వార్డుకు చెందిన అంతటి రాములమ్మ మృతి చెందటంతో, విషయం తెలుసుకుని ఆమె కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం దురాజ్‌పల్లిలో నూతన బిఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చాంద్‌పాషా, బుడిగె మల్లేష్‌యాదవ్, వల్లాల సైదులు, జానాకిరాములు, వెంకన్న, మహేష్, సాయి, అబ్దుల్ గఫార్, జబ్బార్ రషీదీ, హఫీజ్, చింతకాయల జానయ్య, తదితరులు పాల్గొన్నారు.


# హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తాం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



హుజూర్‌నగర్, అక్టోబర్ 25, (మనం న్యూస్): మున్సిపల్ పరిధిలోని 27వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పూసల కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పూసల కులానికి చెందిన తెప్పని రాములు, మట్టపల్లి, గురుమూర్తి, నాయిని శ్రీనివాస్‌రావు, తోట చిన్నసుబ్బారావులు వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మారెడ్డి, కౌన్సిలర్లు యరగాని గుర్వయ్య, కేఎల్ఎన్‌రావు, కొమ్ము శ్రీనివాస్, దొంగరి మంగమ్మ, ఎంపీటీసీ రాజారావు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దాసరి శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరిక... బహుజన సమాజ్ పార్టీ తరుపున 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన గరిడేపల్లి మండల కీతవారిగూడెం గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాస్ యాదవ్ బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి: ఎస్పీ



సూర్యాపేట, అక్టోబర్ 25, (మనం ప్రతినిధి) : రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు జరిగే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రశాంత వాతవరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలని, పోలీసుల సూచనలు, నియమావళిని తప్పకుండా పౌరులు పాటించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. బుధవారం ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలో పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్లు ప్రలోభాలకులోను కాకుడదని, బాధ్యతగా, స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎవరైన ప్రలోభాలకు గురిచేస్తే దగ్గరలోని పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టపరమైన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. దీంతోపాటు ఎన్నికల సందర్భంగా అల్లర్లు సృష్టించిన, ఇతరులకు ఇబ్బంది కలిగించిన చర్యలు తప్పవన్నారు. పోలీసు ఫ్లాగ్ మార్చ్‌ను పాత బస్టాండ్ నుండి పిఎస్సార్ సెంటర్, శంకర్‌విలాస్ సెంటర్, ఎంజీ రోడ్డు కొత్త బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాల అధికారులు ప్రభాకర్ సింగ్, గణేష్, అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీ నాగభూషణం, రవి, సిఐ రాజేష్, రాజశేఖర్, మహేష్, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం ముందంజ: మంత్రి



సూర్యాపేట, అక్టోబర్ 25, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకలు, అభివృద్ధి ఫలాలు అందించడంతో పాటు అన్ని రంగాలలో రాష్ట్రం ముందంజలో ఉండేలా ముఖ్యమంత్రి కేసిఆర్ ముందు చూపుతో వ్యవహరించారని రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 6వ వార్డుకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు పలువురు ఆయన సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని, ఇతర పార్టీల నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలకు ఏనాడు మోసపోరని, ఎక్కడకు వెళ్లిన బ్రహ్మరథం పడుతున్నారని, మూడవ సారి హ్యాట్రిక్ విజయాన్ని ఆపడం ఏవరి తరంకాదని, ప్రజల అండదండలు, ఆశీస్సులు తనకు శ్రీరామ రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని వెంకటనారాయణగౌడ్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండలంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

- ఎంపీపీ పెండెం సుజాత, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ బీఆర్ఎస్‌కు రాజీనామా



గరిడేపల్లి, అక్టోబర్ 25, (మనం న్యూస్) : గరిడేపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బుధవారం మండల ఎంపీపీ పెండెం సుజాత తన భర్త మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానికంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ. గత కొంతకాలంగా మండలంలో జరుగుతున్న పరినామాలు మమ్మలను తీవ్ర మనస్థాపానికి గురి చేశాయని పార్టీలో ఇమడలేకనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమ రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులు ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. మేము ఏ పార్టీలో చేరేది తమ అనుచరులతో మాట్లాడి ప్రకటిస్తామన్నారు.

## పుస్తకావిష్కరణను జయప్రదం చేయండి : పెద్దిరెడ్డి గణేష్



సూర్యాపేట, అక్టోబర్ 25, (మనం ప్రతినిధి): ఈ నెల 27వ తేదిన జిల్లా కేంద్రంలోని బాలాజీ బంకెట్ హాలులో సాయంత్రం 5 గం. మనం వికాస వేదిక ఆధ్వర్యంలో తాను స్వయంగా రచించిన ఆసృస్వరం కావ్యం ఆవిష్కరణ జరుగనుందని, బుధవారం పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతులమీదుగా పుస్తకావిష్కరణ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ రచయిత, నటుడు తనికెళ్ల భరణికి ఆతిథ్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సుధాబ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమనర్సయ, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యాయాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, ప్రముఖ కవి బండారు ప్రసాదు మూర్తితో పాటు పలువురు పుర ప్రముఖులు, కవులు,కళాకారులు పాల్గోనటం జరుగుతుందని తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం



సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 25, (మనం న్యూస్) : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా సహకార శాఖాధికారి శ్రీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వరి పండించిన వరిధాన్యాన్ని మధ్య దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. మార్కెట్ యార్డులో వరి ధాన్యం విక్రహించే వరికి ఏ గ్రేడ్ రకం రూ. 2203, సాధారణ రకం రూ. 2183గా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి శశి బిందు, మానిటరింగ్ ఆఫీసర్ జమిల్ ఆహ్మద్, సెక్రటరీ శేఖర్, సిబ్బంది యాదయ్య, రవి, తేజ, తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న బిఆర్ఎస్ ప్రచారం



శంకరపట్నం, అక్టోబర్ 25, (మనం న్యూస్): మానకొండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలుపు కోసం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట మహిపాల్ ఆధ్వర్యంలో మండలంలోని తాడికల్ గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మరో సారి రసమయికి అవకాశమివ్వాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడికల్ సర్పంచ్ కీసర సుజాత సంపత్, ఎంపీటీసీ సభ్యులు బుద్ధార్తి వరలక్ష్మి సంపత్, వార్డు సభ్యులు మూల వేద, శిరీష రవి, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు దొంగల సతీష్, సీనియర్ నాయకులు కోడూరి వీరస్వామి, యూత్ అధ్యక్షులు వెంగళ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రసమయి సారథ్యంలో బిఆర్ఎస్‌లో భారీ చేరికలు



తిమ్మాపూర్, అక్టోబర్ 25 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్, బిజెపిలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సారథ్యంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తిమ్మాపూర్ లోని బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలంపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లోని కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు, యువకులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బిఆర్ఎస్ మైనార్టీ సెల్ తిమ్మాపూర్ మండల ఉపాధ్యక్షుడిగా మహ్మద్ నబీ, మండల యూత్ ఉపాధ్యక్షుడిగా కోతి నరేష్, ప్రధానకార్యదర్శిగా సంగాల పవన్, మండల విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడిగా గొట్టిపర్తి మధుకర్‌లను నియమిస్తూ ఎమ్మెల్యే ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాధా కిషన్ రావు, తిమ్మాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, పొన్నం అనిల్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, పోలంపల్లి గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు ఖమ్మం కృష్ణ, ఉపసర్పంచ్ పప్పు సంపత్, నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ తోట మమతమధు, ఉపసర్పంచ్ పెరుక భూపతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో ఎస్పీ సమీక్ష



జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 25, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో విధులు నిర్వహించేందుకు వచ్చిన కేంద్ర బలగాల అధికారులతో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు ఎన్నికల విధుల్లో పాల్గొంటారని చెప్పారు. త్వరలో మరో ఆరు కంపెనీల కేంద్రం సాయుధ బలగాలు జిల్లాకు రానున్నట్లు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లు, రూట్ బందోబస్త్, కీలకమైన పాయింట్ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని నియమించనున్నట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు, చెక్ పోస్ట్ దగ్గర పటిష్ట నిఘా ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. కేంద్ర బలగాలు ఉండడానికి సరైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పనిచేయాలని లను డిఎస్పీలను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర రావు, భీం రావ్, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు దిపకార్, సునీల్ కుమార్, డిఎస్పీలు రవీంద్ర కుమార్, వెంకటస్వామి, రవీంద్రరెడ్డి, టౌన్ ఇన్స్‌పెక్టర్ నటేశ్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ నాగేశ్వర రావు, ఆర్ఐ జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి జన్మదినం సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం



కరీంనగర్, అక్టోబర్ 25, (మనం న్యూస్): హమ్ స్వచ్ఛంద సం స్థ సంయుక్త కార్యదర్శి గోగురి శ్రీధర్ రెడ్డి కూతురు హిమాన్షి రెండవ జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ధనపురి సాగర్ మాట్లాడుతూ తమ సంస్థ స భ్యులు జన్మదినం, పెళ్లి రోజుల సందర్భంగా ఇలాంటి సామాజిక కా ర్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కే కులు, ఇతర ఖర్చులు చేయకుండా ఆ డబ్బును వృద్ధాశ్రమంలో గాని ఇంక వేరే విధంగా ఆ డబ్బులను ఇతరులకు సేవ చేయడం కోసం ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శేఖర్, శ్రీధర్ రెడ్డి, కుమార్, మునిగోపాల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మితే మోసపోతాం

- రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్





గోదావరిఖని, అక్టోబర్ 25, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మితే మోసపోతాం, గోస పడతామని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 6, 7 డివిజన్లలో ఎమ్మెల్యే ప్రజా అంకిత యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన అంతా చీకటి మయం అని, 60 ఎళ్ల పాలన మూలంగానే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కష్టాలు నెలకొన్నాయన్నారు. సంక్రాంతి సమయంలో గంగిరెద్దుల వాళ్లు వచ్చే విధంగా హైదరాబాదులో భూకబ్జాలు దందాలు చేసి సంపాదించిన డబ్బులతో వచ్చే నాయకుల మాటలను ప్రజలు నమ్మ వద్దన్నారు. ఎన్నికల సమయంలో రావడం... ఎన్నికలయ్యాకా పోవడం ...మాత్రమే వారికి తెలుసన్నారు. రామగుండం నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ కార్యక్రమాలు తాము చేస్తున్నమన్నారు. డబ్బులు నోట్ల కట్టలతో ఈ ప్రాంతంలోని ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారికి తగిన బుద్ధి ప్రజలు చెప్పాలన్నారు. కాంగ్రెస్, బిజెపి మోసపూరిత మాటలకు ప్రజలు ఎవరు మోసపోవద్దని అందరి సంక్షేమం కోసం పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మూల విజయ రెడ్డి, కాల్వ స్వరూప శ్రీనివాస్, తస్నీంభాను, గంగ శ్రీనివాస్, అచ్చె వేణు, పీచర శ్రీనివాస్, కనకం శాంసన్, జహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, చిన్నాల విజయ్ కుమార్, గుంపుల ఓదెలు, నారాయణదాసు మారుతి, బెంద్రంరాజిరెడ్డి, పెసరి స్వామి, వంగ వీరస్వామీ, నూనే లతమోహన్, విశాల్, ఠాగూర్, వేణు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి బి.గోపి



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 25, (మనం న్యూస్): త్వరలో జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో చేపట్టే నామినేషన్ ప్రక్రియ కోసం ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. బుధవారం చొప్పదండి, కరీంనగర్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ కొరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని, నామినేషన్ స్వీకరించే రోజు నుండి ప్రక్రియ ముగిసే రోజు వరకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కార్యాలయానికి 100 మీటర్ల వరకు దారిని, దుకాణాలు మూసివేయాలని, ఎన్నికల నిబంధనల మేరకు మాత్రమే నామినేషన్ వేసే వారితో పాటు మరో నలుగురిని అనుమతించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ మొత్తాన్ని విడియోగ్రాఫి చేయించాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిబంధనల మేరకు ఉదయం 11 కంటే ముందు మధ్యాహ్నం 3 గంటల తరువాత నామినేషన్లను స్వీకరించరాదని ఆదేశించారు. నామినేషన్ల స్క్రూటిని ఎక్కడ ఎప్పుడు నిర్వహిస్తారనే సమాచారాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని, అందుకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తిచేసుకోవాలన్నారు. కార్యాలయాల్లో వెంటనే వ్యయ పరిశీలన, సి- విజిల్, కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, బ్యానర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి రిటర్నింగ్ అధికారి ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారి కె. మహేశ్వర్, ఎసిపి నరేందర్, కరీంనగర్, చొప్పదండి తహిసిల్దార్లు రమేష్, నవీన్, నరేందర్, సిఐ రవీందర్, చొప్పదండి మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్



ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 25, (మనం న్యూస్): కెటిఆర్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నేతలు పనిచేయాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ను టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యతో కలిసి వినోద్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కలిసి మెలిసి పనిచేయాలన్నారు. పార్టీలో అంతర్గత విభేదాలను పక్కనపెట్టి అందరిని కలుపుకొని పోవాలన్నారు. పార్టీకి నష్టం తెచ్చే పనులను ఎవరు తెచ్చినా ఉపేక్షించేది లేదన్నారు. మండల కేంద్రంలో పార్టీ ఆఫీసు ప్రారంభించుకోవడం ఇక్కడ కార్యకర్తలకు కలిసొచ్చే అంశం అని చెప్పారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, అవసరాన్ని బట్టి పదవులు దక్కుతాయని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు. కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ కేటీఆర్ కు లక్ష ఓట్ల మెజారిటీ సాధించే దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, ఎంపిపి పిల్లి రేణుక, పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిట్ ఇండియా క్విజ్ రిజిస్ట్రేషన్ గడువు అక్టోబర్ 31

- జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి సురేష్

పెద్దపల్లి, అక్టోబర్ 25, (మనం ప్రతినిధి): ఫిట్ ఇండియా క్విజ్ 2023లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ గడువు ఈనెల 31వరకు ఉందని, అసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఏ.సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోదీ ఆగష్టు 2019లో ప్రారంభించారని, పాఠశాల విద్యార్తులలో ఫిట్ ఇండియా సందేశాన్ని తీసుకెళ్లేందుకు ఫిట్ ఇండియా రూపొందించబడిందని, ఇందులో పాల్గొన్న విద్యార్థులు మూడు కోట్లకు పైగా విలువైన నగదు బహుమతులు గెలుచుకోవచ్చని తెలిపారు. జేఈఈ, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజేన్సీ ద్వారా ఫిట్ ఇండియా క్విజ్ యొక్క రిజిస్ట్రేషన్, ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించబడుతుందని, హిందీ, ఆంగ్లం, 11ప్రాంతీయ భాషలలో పరీక్ష నిర్వహించబడుతుందని ఆసక్తి గల అభ్యర్థులు ప్రిలిమినరీ రౌండ్ కోసం అక్టోబర్ 31వరకు వైబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలని, ప్రతి పాఠశాల గరిష్ట పరిమితి లేకండా కనీసం ఇద్దరు విద్యార్థులను నామినేట్ చేయాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సూచించడం జరిగిందని, అసక్తిగల విద్యార్థులు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు



గోదావరిఖని, అక్టోబర్ 25, (మనం న్యూస్): పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామానికి చెందిన పలువురు బిజెపి నాయకులు బుధవారం గ్రామ అధ్యక్షుడు తోట ప్రశాంత్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, ప్రతి ఒక్కరు బిఆర్ఎస్, బిజెపిలకు బుద్ధి చెప్పాలని కోరారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ముక్కర శ్రీనివాస్, వాసుదేవరావు, మునిగాలా ప్రసాద్, యూత్ అధ్యక్షుడు ముంజల, సప్తగిరి,తుడూర్ రాంబాబు గౌడ్, భూతం సంపత్, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎస్ ద్వారా ప్రయాణం మరింత సౌకర్యవంతం



బెల్లంపల్లి, అక్టోబర్ 25, (మనం న్యూస్): యూటీఎస్‌పై ప్రయాణికుల్లో అవగాహన పెంచేందుకు దక్షిణ మధ్య రైల్వే విస్తృత ప్రచారం చేపట్టింది. ఇందులో భాగంగా యూటీఎస్ యాప్ ద్వారా మొబైల్ లో రైళ్ల జనరల్ టికెట్ తీసుకునే విధానంపై బుధవారం బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రత్యేకించి లైన్లలో నిరీక్షించకుండా ఆన్లైన్లో టిక్కెట్లు తీసుకొని ప్రయాణించాలంటూ కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ రవికుమార్, సూపర్ వైజర్ కేశవ రావులు వివరించారు. క్యూలో గంటలు గంటలు వేచి ఉండకుండా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తక్షణమే టికెట్లు పొందవచ్చు అన్నారు. యూటీఎస్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జగిత్యాలలో ఊపందుకున్న బిజెపి ప్రచారం

- ఇంటింటా ప్రచారంలో భోగ శ్రావణి



జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 25, (మనం న్యూస్): జగిత్యాల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రచార పర్వాన్ని ఉధృతంగా సాగిస్తున్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని తొమ్మిదవ పదవ వార్డులలో ప్రచారం నిర్వహించిన ఆమె గడప గడపకు తిరిగి రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతోన్న నియంతృత పాలన వల్ల తెలంగాణ అధోగతి పాలైందని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే రాష్ట్రంలోనే జగిత్యాల ప్రాంతాన్ని అగ్రగామిగా నిలబెడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు కడర్ల శ్రీనివాస్, కునార భూమేష్, శత్కర్ విఠల్ , మోసర శ్రీకాంత్, కార్యదర్శులు సామర్ల సతీష్, అల్లే నరసయ్య, ఓబిసి మోర్చా అధ్యక్షుడు తోపరపు ఆశన్న, దళిత మోర్చ అధ్యక్షుడు బాన్నా సంజీవ్, బూత్ అధ్యక్షులు కైరమ్ సుదర్శన్, అందే శంకర్, దాసరి రవి, అర్మురి శంకర్, కల్లెడ శేకర్, గంట సుధాకర్, పల్లికొండ భీమాలింగం, దాసరి సంతోష్, బిజెవైఎం నాయకులు సుమన్, నరేష్, శివ కుమార్, గోపి, సాయిరాం, సంజీవ్, నాయకులు రామన్న, గోపాల్ జి, సురతని మల్లారెడ్డి, పృథ్వీ, మచ్చ నారాయణ, మామిడల నరేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలతో మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్



గోదావరిఖని, అక్టోబర్ 25, (మనం న్యూస్): ఆర్టీసీ కార్మికులకు మాయమాటలు చెప్పి మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం గోదావరిఖని ఆర్టీసీ కార్మికులను కలిసి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ దాదాపుగా గత 25 సంవత్సరాలుగా రామగుండం ప్రాంత సమస్యలపై కొట్లాడుతున్న నన్ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కార్మికులను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటామని, కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి మీ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

బెల్లంపల్లి, అక్టోబర్ 25, (మనం న్యూస్): వేమనపల్లి మండలం జిల్లెడ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పెరుగుదాసు, జుమ్మిడి శ్రీనివాస్, దుర్గం రాజం, జుమ్మిడి రాజమల్లుతో పాటు 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు, నీల్వాయి ఎంపీటీసీ ఆర్.సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాభీర్ అలి, జిల్లెడ మాజీ సర్పంచ్ కొరకుప్పల మధుకర్ గౌడ్ అధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నీల్వాయి సర్పంచ్ గాలి మధు, మాజి వైస్ ఎంపిపి ఒడిల్ల రాజన్న, మాజి జెడ్పీటీసీ తుమ్మిడి లచ్చయ్య, మోర్ల రమేష్, కుమ్మరి శ్రీనివాస్, అబ్దుల్ ఖాన్, మంత్రి రమేష్, వినోద్, రాజారాం, ఎల్లయ్య, ఈర్ల మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ


మహబూబాబాద్, అక్టోబర్ 25, (మనం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ బుధవారం ఉదయం మహబూబాబాద్ రురల్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి రిసెప్షన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆన్ లైన్‌లో పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటాను పిటిషన్ ఫైల్‌లో ఉన్న ఎంక్వైరి రిపోర్ట్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్ నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని ప్రతి సిడి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ గురించి సూచనలు చేశారు. సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో నమోదు చేస్తున్న ఎఫ్ఐఆర్ సిడిఆర్ పార్ట్ వన్ పార్ట్ టు డిమాండ్ డైరీ చార్జిషీట్ ఇంటరాగేషన్ రిపోర్ట్ ను ఆన్ లైన్లో పరిశీలించారు. టీఎస్ కాప్ డయల్ 100 ఈ పెట్టి కేసులు ఎఫ్ఆర్ఎస్ తదితర అప్లికేషన్లను స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించి వర్టికల్ వారిగా విధులు నిర్వహించడంవల్ల సంబంధించిన వర్టికల్ లో పరిజ్ఞానం పెరిగి రెట్టింపు ఉత్సాహంతో పని చేయడం జరుగుతుందని తెలిపారు. 5ఎస్ విధానాన్ని అమలు పరిచిన తీరును పరిశీలించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని రాత్రి వేళలో పెట్రోలింగ్ పెంచి దొంగతనాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి యుండి తరచుగా గ్రామాలను సందర్శిస్తూ అక్కడి వారి సమస్యలు తెలుసుకుంటు వారి మౌలిక అవసరాలు పోలీసు శాఖ నుండి చేయవలసిన సహాయంపై అధికారులకు సమాచారం అందజేస్తూ




సమాచార సేకరణ చేయాలి అని అన్నారు. పోలీసు సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కమ్యూనిటీ పోలిసింగ్ ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలోడీఎస్పీ సత్యనారాయణ, రూరల్ సీఐ రమేష్, ఎస్.ఐ రామ్ చరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

- కోలాటాలు డాన్సులతో పర్వశించిన భవానీలు



గార్ల, అక్టోబర్ 25, (మనం న్యూస్): శ్రీ దుర్గా దేవి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న దుర్గాదేవిని భక్తులు బుధవారం సాంప్రదాయంగా గంగమ్మ ఒడికి సాగనంపారు. గార్ల మండల కేంద్రంలోని స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్ శివాలయం సమత హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మండపంలో తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న దుర్గాదేవి అమ్మవారిని నిమజ్జన శోభయాత్రను బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. రకరకాల పువ్వులతో అలంకరించిన వాహనంలో దుర్గామాతను వేయింపచేసి గార్ల పట్టణ పురవీ ధుల గుండా డప్పుచప్పుల నడుమ బాణాసంచి పేలుళ్లతో కుంకుమచల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య భక్తులు స్వాములు ఊరేగించారు. అనంతరం స్థానిక పాకాల ఏటి సమీపంలోని చెక్ డ్యాంలో నిమజ్జనం చేశారు. అదేవిధంగా గోపాలపురం సీతంపేట పోచారం పిన్ రెడ్డిగూడెం గ్రామాలలో భక్తులు నివర్జన కార్యక్రమం నిర్వహించారు. తొలుత కమిటీ నిర్వాహకులు స్వాములు అమ్మవారి ముందు ఆనందోత్సాహాలతో ఉట్టి కొట్టి తమ భక్తిని చాటుకున్నారు అనంతరం అమ్మవారి చీరే లడ్డు ఇతర సామాగ్రిని వేలంపాటను నిర్వహించగా భక్తులు కైవసం చేసుకున్నారు. ఈ శోభాయాత్రలో అర్చకులు రామశాస్త్రి కాందూరి లక్ష్మీనారాయణ చార్యులు ప్రవీణ్ కుమార్ శర్మ కట్ట రమేష్ సారంగపాణి గుగులోత్ శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి గెలుపు కోసం తనయుడి ప్రచారం

- భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య ప్రచారం



మధిర, అక్టోబర్ 25, (మనం న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తు ఆయన తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య విక్రమాదిత్య మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామన్నారు. మల్లు భట్టి విక్రమార్కకు మంత్రివర్గంలో ప్రథమ స్థానం ఉంటుందని, మదిరను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగా హనుమంతరావు, కర్ణాటి రామారావు, అద్దంకి రవికుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న

- ఆలయ కమిటీ చైర్మన్



మధిర, అక్టోబర్ 25, (మనం న్యూస్): మధిర మెయిన్ రోడ్‌లోని విగ్నేశ్వర స్వామి ఆలయంలో బుధవారం దాతలు ఆలయ కమిటీ మెంబర్ వలిశెట్టి శ్రీనివాసరావు, ఆదిలక్ష్మి పుత్రిక స్వాతి వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి.ఈ సందర్భంగా వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు, గృహప్రవేశం సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినదిగా కోరారు. ఈకార్యక్రమంలో, రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీను, ఆదిలక్ష్మి, స్వాతి, యోగానందం, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మధిర పాలిటెక్నికల్ కాలేజీకి చేరిన ఈవీఎంలు సామాగ్రి



మధిర, అక్టోబర్ 25, (మనం న్యూస్): నవంబర్ 30న జరగబోయే ఎలక్షన్స్ కోసం ఎన్నికల యంత్రాంగం సర్వం సిద్ధమైంది. దానిలో భాగంగా బుధవారం మధిర నియోజకవర్గ ఎలక్షన్ సంబంధిత ఈవీఎంలను మధిర ఖాజీపురంలోని పాలిటెక్నిక్ కళాశాలకు భారీ బందోబస్తు భద్రతలాలతో తరలించారు. వాటిని సంబంధిత అధికారుల, రాజకీయ నాయకుల సమక్షంలో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ ఎస్ఐ ఎండి రఫీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ విధులకు సిబ్బందిని నియమించాలి

- కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 25, (మనం ప్రతినిధి): రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ విధులకు సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కె.శశాంక, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి పోలింగ్‌కు ఎన్నికల సిబ్బంది నియామకానికి కసరత్తు విధులను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఉద్యోగ, ఉపాధ్యాయల వివరాల సేకరణ ప్రక్రియ పై సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల మానవ వనరుల నోడల్ అధికారులు ఇప్పటికే అన్ని శాఖలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలు ఇవ్వాల్సిందిగా ప్రత్యేకంగా రూపొందించిన నమూనా పత్రం జారీ చేయగా అన్ని విభాగాలలో సమాచార సేకరణ ప్రక్రియతో కూడిన నివేదికను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో 539 పోలింగ్ కేంద్రాలకు గాను 2,156 మంది సిబ్బంది అవసరమని అంచనా కావున మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలకు తగ్గట్టుగా ఎన్నికల సిబ్బందిని సమకూర్చుకోవడానికి ఒక్కో పోలింగ్ స్టేషన్లో ఒకరు పీవో, ఒకరు ఏపీవో, ఇరువురు పోలింగ్ క్లర్క్ విధులు నిర్వహించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని పోలింగ్ కేంద్రాల వారీగా విధుల కేటాయింపు స్థానికులు స్థానికేతరులు సొంత నియోజకవర్గం తదితర వివరాల సేకరణ ప్రక్రియ పూర్తి చేసి ప్రత్యేక ఫార్మాట్లో అప్లోడ్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి,ఎలక్షన్ మ్యాన్పవర్, నోడల్ అధికారి సుబ్బారావు, ట్రైనింగ్ నోడల్ అధికారి సూర్యనారాయణ, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, ఎలక్షన్ డి.టి లు, ఎన్. ఐ.సి.అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కందాళ వెంటే ఉంటాం

- గైగొళ్లపల్లి సర్పంచ్ తిరిగి బిఆర్ఎస్‌లో చేరిక

కూసుమంచి, అక్టోబర్ 25, (మనం న్యూస్): బిఆర్ఎస్‌లోనే కొనసాగుతామని గైగొల్లపల్లి సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. రాత్రి 11 గంటలకు బందిపోటులా మా ఊరి పై పడ్డారని పేర్కొన్నారు. దారిన పోయే నలుగురిని పిలిచి కాంగ్రెస్ కండవాలు కప్పినారని విమర్శించారు. మన పార్టీ నుంచి నలుగురి పోతే పార్టీ మొత్తం పోయినట్టు కాదు, వేరే పార్టీ నుంచి 40 మందిని తీసుకొస్తామని శపథం చేశారు. దాన కర్ణుడు, ఇంత గొప్ప ఎమ్మెల్యే దొరకడు, లోకల్ బిడ్డ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తోనే మా ప్రయాణం అని సభా ముఖంగా అందరూ ప్రమాణం చేశారు, బందిపోటుదొంగను, దొంగల ముఠాను రాళ్లతో కొట్టి చంపాలి అని ఆత్మ కమిటీ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. దమ్ముంటే ఊర్లలో ఏ ఏ పనులు చేశామో చెప్పి ఓట్లు అడగండి అని మల్లిడి వెంకన్న సవాల్ విసిరారు. నిద్రపోయిన వాళ్ళను లేపి మాయమాటలు చెప్పి మాపై కండవా కప్పారు. మాప్రయాణం బిఆర్ఎస్ పార్టీతోనే ఉంటుందని గోవర్ధన్ రెడ్డి, ఎల్లయ్య ప్రమాణం చేసి చెప్పారు. ఈ బందిపోటు దొంగ వలన మాకు చెడ్డ పేరు వస్తుందని రైతు కన్వీనర్ రామ్ కుమార్ ఉద్వేగంగా వాపోయారు. ఎవరైనా ఇష్టంతో వస్తే తీసుకోండి అంతేగాని దొంగల్లా వచ్చి బలవంతంచేసి పార్టీలోకి చేర్చుకోవద్దు అని ఎంపీపీ శ్రీనివాస్ నాయక్ హితవు పలికారు. తాము బిఆర్ఎస్‌లోనే కొనసాగుతాము అని వల్లపురెడ్డి గోవర్ధన్ రెడ్డి, తురక యల్లయ్య పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే కందాళ గెలుపు కోసం పనిచేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆశిఫాశ, చాట్ల పరశురాం , బాలకృష్ణారెడ్డి ,మోరే ప్రశాంత్, ఓ శ్రీనివాసరెడ్డి రామ్ కుమార్, శ్యామ్ సుందర్ రెడ్డి, మల్లిడి వెంకటేశ్వరరావు, కందుల వెంకటనారాయణ, రామ్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లాలో పది స్థానాలు బీఆర్ఎస్‌వే

- రేపు సిఎం సభను జయప్రదం చేయండి
- ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

కూసుమంచి, అక్టోబర్ 25, (మనం న్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలను బిఆర్ఎస్ గెలుచుకుంటుందని ఎంఎల్సీ తాతా మధు, పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 27న జరిగే సిఎం సభను జయప్రదం చేయాలని వారు కోరారు. కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో సీఎం సభ ఏర్పాట్లను బుధవారం వారు పరిశీలించారు. అనంతరం సభా ప్రాంగణంలోనే జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. తుమ్మలకు, పొంగులేటికి, గతంలో కేసీఆర్ మంచి స్థానం కల్పించినారని, దానిని వాళ్ళు నిలుపుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో 70 నుండి 80 స్థానాలు బిఆర్ఎస్ గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. కొంతమంది దొంగలు ,దోపిడి దారులు, బందిపోట్లు, పోయినంత మాత్రాన పార్టీకి నష్టం ఏమీ జరగదని తెలిపారు. తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, గ్రామాల్లో నిత్యం కరెంటు సమస్య లేకుండా ఇచ్చింది కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో మళ్లీ గెలిచేది కందాల ఉపేందర్ రెడ్డి అని ధీమా వ్యక్తం చేశారు. పదవుల కోసం పార్టీలు మారిన వారి వలన, గతం నుండి పనిచేసిన కాంగ్రెస్ వారికి అన్యాయం జరిగిందని తెలిపారు. వారికి తన్నులాటులు, గుద్దులాటలు, గొడవలు అవుతున్నాయని విమర్శించారు. ఈ నెల 27న జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలయ్యాక వెంకటాయపాలెం గ్రామానికి మండల కేంద్రంగా మారుస్తామని కందాళ తెలిపారు. ప్రజాబీష్టం మేరకు సుబ్లేడును, బచ్చోడును మండల కేంద్రంగా చేస్తామన్నారు. సిఎం కేసీఆర్‌తో మాట్లాడి పాలేరు నియోజకవర్గానికి దళిత బంధు పథకాన్ని వర్తింపచేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ పిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు ,కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, రామ సహాయం బాలకృష్ణారెడ్డి ,మల్లేడు వెంకటేశ్వరరావు, జల చెరువు ఎంపిటిసి అంబాల ఉమా శ్రీనివాస్, చాట్ల పరశురాం, గోపి రాము, కొక్కిరేణి సీతారాములు, కందుల వెంకటనారాయణ, ఓ శ్రీనివాసరెడ్డి , మోరే ప్రశాంత్ , జయచంద్ర రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు వడితే బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి పరామర్శ



పెద్దవంగర, అక్టోబర్ 25, (మనం న్యూస్): మండల కేంద్రంలోని కొత్తమహారాజుల కాలనీలోని మాజీ వార్డు సభ్యులు ఈదురు వెంకన్న తండ్రి ఈదురు పెద్దబిక్షం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి దేవస్థానం కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఐలయ్య పరామర్శించారు. ఆయనను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి, పాక్స్ డైరెక్టర్ అనపురం రవి, నాయకులు నిమ్మల శ్రీనివాస్, జలగం బక్కమ్మ, సోమయ్య, చిలుక వెంకటయ్య, ఎడ్ల యాకుబ్ రెడ్డి, సిద్దు, యాకయ్య, ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యుడిగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి

- జడ్పీ చైర్మన్ గా ఉండి మధిర నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల రాజు



మధిర, అక్టోబర్ 25, (మనం న్యూస్): శాసనసభ్యుడిగా ఒక్కసారి ఛాన్స్ ఇవ్వాలని, జెడ్పీ ఛైర్మన్‌గా మధిర నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. బుధవారం తన పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధిర మండల పరిధిలోని రామచంద్రా పురంలో ఎన్నికల ప్రచారర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావే శంలో కమలరాజు మాట్లాడుతూ తనకిచ్చిన జిల్లా పరిషత్ చైర్మన్ అవకాశంతో మధిరను అభివృద్ధి చేశాను అని, ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అబివృద్ధినీ మరింత ముందుకు నడిపిస్తానని తెలిపారు. బోడి పూడి వెంకటేశ్వరరావు, శీలం సిద్దా రెడ్డి, కట్టా వెంకటనర్సయ్య, కొండబాల కోటేశ్వరరావు లాంటి మహానుబావులను ఆదర్శంగా తీసుకొని మధిరను అబివృద్ధి చేస్తానన్నారు. దళితదొరలను శాసన సభ్యులు గాఎన్నుకుంటే సామాన్యులను పట్టించుకోరని, తనను గెలిపిస్తే సా మాన్యులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటే శ్వరరావు మాట్లాడుతూ తమ పార్టీ బలం మధిర నియోజకవర్గంలో రెండింతలు అయిందని, ఒక్క అవకాశం ఇచ్చి లింగాల కమల్ రాజుని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు షాక్

- కాంగ్రెస్‌లో చేరిన కూసుమంచి సర్పంచ్ చెన్నా మోహన్ రావు



కూసుమంచి, అక్టోబర్ 25, (మనం న్యూస్): కూసుమంచి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సర్పంచ్ చెన్నా మోహన్ రావు ఆ పార్టీకి షాక్ ఇచ్చి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం రాత్రి కాంగ్రెస్ కండువాలు గప్పి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నగడ్డ రవికుమార్, భారీ వీరభద్రం, కూసుమంచి ఎంపిటిసి మాదాసు ఉపేందర్ అరవపల్లి జనార్ధన్, దామల పాపారావు, జూకూరి గోపాలరావు, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి, మల్లికార్జున, కేశవరెడ్డి, గుండా దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, అక్టోబర్ 25, (మనం బ్యూరో): ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, అర్హత గల ప్రతిఒక్కరు ఓటుహక్కు వినియోగించుకొనేలా అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లాలో ఓటర్లను చైతన్యపరచడానికి ఏర్పాటుచేసిన ఓటరు చైతన్య రథాలను బుధవారం నూతన కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు చెందిన సాంస్కృతిక సారథి కళాకారులను రెండు బృందాలుగా విభజించి, జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన, సి విజిల్ యాప్, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికలపై ప్రజల్లో తమ ఆట పాట ద్వారా చైతన్యం కల్పించేలా ప్రణాళిక చేపట్టి, కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఓటు విలువ, ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై వివరిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు కీలకమని చైతన్యం తేవాలన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో సి విజిల్ యాప్ వినియోగంపై అవగాహన చేపట్టాలని, పెద్దసంఖ్యలో యువత డౌన్లోడ్ చేసుకునేలా తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించే నాటికను సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శించగా, కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అదనపు పౌరసంబంధాల అధికారి వి. శ్రీనివాసరావు, సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం

- బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజలకు ఎంతో మేలు
- ఎన్నికల ప్రచారంలో రేగా కాంతారావు



మణుగూరు, అక్టోబర్ 25, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో పినపాక గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆయనకు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ తనను మూడోసారి ఆశీర్వదిస్తే పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ ని



యోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు, గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని వేల కోట్లతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రతి ఇంటికి పథకాలు అందాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ నూతన మ్యానిఫెస్టోతో ప్రజలకు ఎంతో మేలు జరుతుందని ఆయన అన్నారు. మండలంలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు .బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కుల వృత్తులను బలోపేతం చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

- కోలాటాలు,డ్యాన్సులతో మహిళల సందడి



ఖమ్మం రూరల్, అక్టోబర్ 25, (మనం న్యూస్): ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్‌లోని ఆటోనగర్ కాలనీలో దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి నిమజ్జనం ఊరేగింపును బుధవారం వైభవంగా నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు. డీజే పాటలు, యువతీయువకులు, చిన్నారులు, పెద్దలు ఆటపాటలు, కోలాటాలు, ఆకట్టుకున్నాయి. పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు కాలనీవాసుల నడుమ కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుద్ధి వంశీ వేణు రామకృష్ణ దినేష్ భరత్ కార్తీక్ కాలనీవాసులు బుద్ధి భాస్కర్ ,కిషోర్, అశోక్, మోహన్ రావు, సారధి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మొన్నటిదాకా పాలేరు.. నేడు ఖమ్మం ప్రజల కాళ్లు కడుగుతారా

- తుమ్మలపై పువ్వాడ అజయ్ సెటైర్లు



ఖమ్మం, అక్టోబర్ 25, (మనం న్యూస్): ఇక్కడ ఒక పెద్ద మనిషి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. పాలేరు ప్రజల కాళ్ళు కడుగుతా అని తిరిగి తిరిగి. ఇప్పుడు కొత్తగా ఖమ్మం ప్రజల కాళ్ళు కడుగుతా అని కొత్త రాగం ఎత్తుకోవడం విచిత్రంగా ఉందని మాజీ మంత్రి తుమ్మలపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సెటైర్లు వేశారు. ఖమ్మం నగరంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఖానాపురం హవేలీ పరిధిలోని డివిజన్‌ల బూత్ లెవెల్ కమిటీ సమావేశంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా దగ్గర ఉన్నోల్లు అంత రౌడీలు, దొంగలు అంటూ విచక్షణా రహితంగా మాట్లాడుతున్నారు.మా దగ్గర ఉన్న వాళ్ళు కేవలం ప్రగతిని కాంక్షించే వాళ్ళు. ముమ్మాటికీ వాళ్ల అద్భుతంగా పేద ప్రజల అభ్యున్నతి కోసమే పని చేస్తున్నారు. మీ దగ్గర ఉన్నోల్లు పత్తిత్తులా..? కేంద్ర సెంట్రల్ బ్యాంక్‌ను నట్టేట ముంచి నిట్ట నిలువునా దోచుకున్న వాళ్ళు రౌడీ షీటర్‌లు, ప్రజల ఆస్తులు దోచుకున్నవారే ఉన్నారన్నారు. మీరు పదవులు ఇచ్చినోళ్ళు సమర్థులు మేము పదవులు ఇస్తే అసమర్థులా అని ప్రశ్నించారు..? మా దగ్గర ప్రజల కోసం పని చేసే వాళ్ళు. బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారని అన్నారు. రాబోయే రోజుల్లో పోలీస్ లను జీప్‌ల ముందు ఉరికిస్తా అని అంటున్నాడు. పోలీస్ వ్యవస్థ వాళ్ళ పని వాళ్ళు చేస్తారు. వారి విధులను కూడా నువ్వే నిర్ణయిస్తావా. నేను ఏది చెయ్యమంటే అది చేస్తారా. కొంచం అయినా బుద్ధి ఉండాలి కదా. వాళ్ల ఆధ్వర్యంలో పేదల గుడిసెలు నిర్దాక్షిణ్యంగా పీకేశారు. కానీ నేను ఎవ్వరి గుడిసెలు పీకలేదు. వాళ్లకు రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుండి డబ్బులు కూడా ఇప్పించానన్నారు. మనం ఎవ్వరికీ భయపడాల్సిన పని లేదు. మనం ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించే పనిలో ప్రతిఒక్కరూ నిమగ్నం కావాలని కోరారు. రాజకీయాల్లోకి వచ్చింది కేవలం అభివృద్ధి చేయడానికే తప్ప ఎవరి మీద ప్రతీకారం తీర్చుకోవడం మా అభిమతం కాదు. అభివృద్ధి మాత్రమే మా ఎజెండా అని అన్నారు. ఢిల్లీ నుండి గల్లీ దాకా ఏ సర్వే తీసుకున్నా బిఆర్ఎస్ పార్టీయే గెలుస్తుందని రిపోర్టు ఉంది. అందులో మనం ఉండాలి అంటే ప్రతి నాయకుడు, కార్యకర్తలు మీ మీ డివిజన్‌లో కథనరంగంలోకి దిగాలన్నారు. కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, దండా జ్యోతి రెడ్డి, నాగండ్ల కోటి, కూరాకుల వలరాజ్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరి రావు, భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, వల్లభనేని రామారావు, మేకల సుగుణ రావు, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, సరిపుడి సతీష్, నాగుల్ మీరా, తొట్టి కోమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల వైద్యం అందుబాటులో ఉండేలా చూస్తాం

- సింగభూపాలెం చెరువుకు కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యం
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25, (మనంప్రతినిధి): కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ హామీ ఇచ్చారు. బుధవారం మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాఘవాపురం, మాల బంజర, గొల్లగూడెం తదితర గ్రామాలలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ, మండలంలో సాయంత్రం నాలుగు దాటితే ప్రభుత్వ వైద్యం అందడం లేదని రాత్రి సమయాలలో అత్యవసరంగావైద్యం అవసరం వస్తే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని, అదే విధంగా సుమారు 24 కోట్ల రూపాయలతో నిర్మించిన సింగభూపాలెం చెరువు వలన రైతులకు పెద్దగా ఒనగూరింది ఏమీ లేదని కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసినా, అదనంగా ఒక ఎకరానికి కూడా నీరు అందడం లేదన్నారు.కోట్ల రూపాయల కాంట్రాక్టు పనులు దక్కించుకున్న వారు పనులను అసంపూర్తిగా వదిలేసారని ఆరోపించారు. సదరు సింగభూపాలెం చెరువు పనులపై బహిరంగ ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు బీఎస్పీ అధికారంలోకి వచ్చాక భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం సాగుభూమి ఇస్తామని,వరి పండించే పేద రైతులకు ఉచిత బోరు,3000 మద్దతు ధరను అందజేస్తామని ప్రతీ రైతుకు రెండు లక్షల రూపాయల వడ్డీ లేని వ్యవసాయ రుణాలు, ఐదు లక్షల వరకు స్వల్ప వడ్డీతో రుణాలు అందజేస్తామని, ధరణి పోర్టల్‌ను రద్దుచేసి పోడు భూములకు పట్టాలిస్తామని, అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారు.ప్రజలు మార్పును కోరుకుని తన ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండేటి ఆదినారాయణ, సిద్దల నాగేష్, గుండేటి నాగరాజు, మురిపిటి సర్వయ్య, తాళ్లూరి వస్త్రాజ్, మొరిపెట్టి దుర్గారావు, తరగం రవీందర్, సిద్దల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎంపికలో జాప్యం

- పోటీలో నిలబడే అభ్యర్థుల మధ్య డైలమా
- రేగాను ఢీకొట్టే కాంగ్రెస్ నాయకుడు ఎవరో..?



రేగా కాంతారావు ను ఢీకొట్టే నాయకుడు ఎవరు ?

మణుగూరు, అక్టోబర్ 25, (మనం న్యూస్): పినపాక నియోజకవర్గానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఒక ప్రత్యేక స్థానం ఉంది. కాంగ్రెస్ఓటు బ్యాంకు అధికంగా ఉన్న పినపాక నియోజకవర్గం రెండు మూడు పర్యాయాలు సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుని ప్రజలు ఓట్లు వేసి గెలిపించుకున్నారు. ఈసారి పినపాక నియోజకవర్గం నుండి కాంగ్రెస్ తరపున 17 మంది ఆశావాహులు అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఏఐసిసి అధిష్టానం రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ సర్వేల ప్రకారం పొంగులేటి వర్గంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పినపాక నియోజకవర్గానికి రాజకీయ గురువుగా పేరుగాంచిన చందా లింగయ్య కుమారుడు డాక్టర్ చందా సంతోష్ ఇరువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గం మొత్తం కూడా ఒకవైపు మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరోవైపు చందా సంతోష్ ఇరువురు గడపగడపకు కాంగ్రెస్ ద్వారా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అదే సమయంలో అసెంబ్లీ టికెట్ ఎవరికి ఇస్తారనేది అర్థం కాని ప్రశ్న. అధికార పార్టీ నుండి సీఎం కేసీఆర్ సిట్టింగ్‌లకి అసెంబ్లీ టికెట్ కేటాయింపులు చేశారు. పినపాక నియోజక వర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా రేగా కాంతారావు ప్రచారంలో ముందున్నారు. కాంగ్రెస్ మాత్రం ఇంకా అభ్యర్థిని ప్రకటించ లేదు. మొదటి జాబితాలో పినపాక అభ్యర్థి పేరు లేదు. ఇంకా జాప్యం చేస్తుండ డంతో ఆశావహులంతా మదనపడు తున్నారు. పోటీలో నిలబడు తున్న అభ్యర్థులు ప్రచారానికి గడపగడపకు వెళ్ళినప్పుడు మీలో ఎవరికి టికెట్ వస్తుందని ప్రజలు అడిగితే సరియైన సమాధానం చెప్పలేక పోతున్నారు.



రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున పినపాక నియోజకవర్గం నుండి రేగా కాంతారావు పోటీలో ఉండగా ఆయన ఢీకొట్టే నాయకుడు కాంగ్రెస్ నుండి ఎవరు అనేది తెలియాల్సి ఉంది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గం నుండి మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోటీలో ఉన్న 2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి అదే ఎన్నికల్లో హస్తం గుర్తు ద్వారా పోటీ చేసిన రేగా కాంతారావుపై ఓడి పోయారు. ప్రస్తుతం అధికార పార్టీ మీద ప్రజలు కాస్త గుర్రుగా ఉన్నారని కాంగ్రెస్‌నే గెలిపి స్తారని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. మరోవైపు పినపాక నియోజకవర్గానికే రాజకీయ గురువుగా ఉన్న చందా లింగయ్య కొడుకు డాక్టర్ చందా సంతోష్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. కాంగ్రెస్ తరపున డాక్టర్ చందా సంతోష్ పోటీ చేస్తే చందా లింగయ్య అనుభవం ద్వారా నియోజకవర్గానికి మంచి జరుగు తుందని పలువురు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ద్వారా కొత్త అభ్యర్థిగా డాక్టర్ చందా సంతోష్ పోటీలో నిలబడితే గెలిచే అవకాశాలు మేండుగా ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. మొత్తానికి ఎవరికి టికెట్ ఇస్తారనేది ఇంకా సమయం పట్టే అవకాశముంది.



## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి భాధ్యత

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25, (మనంప్రతినిధి): పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి భాద్యత అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ (ఫ్లాగ్ డే) కార్యక్రమాలలో భాగంగా అక్టోబర్ 21 నుండి 30వ తేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని ఇందులో భాగంగానే ఈరోజు సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్క్ నుండి ప్రారంభమయ్యి ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద యు టర్న్ తీసుకుని రైల్వే స్టేషన్, బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి విద్యానగర్ కాలనీ బైపాస్ వద్ద యు టర్న్ తీసుకుని తిరిగి పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి సింగరేణి హెడ్ ఆఫీస్, గోధుమ వాగు బ్రిడ్జి మీదుగా రామవరం, 2టౌన్ పోలీస్ స్టేషన్ నుండి రుద్రంపూర్ పార్క్ వరకు సాగింది. ఈ సైకిల్ ర్యాలీలో సుమారుగా 150 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ ముగిసిన అనంతరం ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల స్మారక మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎంతోమంది పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛావాయువులను పీల్చగలుగుతున్నామని అన్నారు. వారందరినీ స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక వ్యాయామం చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఉత్సాహంగా ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహర్, ఏఎస్పీ భద్రాచలం పరితోష్ పంకజ్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, సీఆర్ పిఎఫ్ అధికారులు రితేష్ తాకూర్, సెంతిల్ కుమార్, కమల్ వీర్ యాదవ్, రజిత, సందీప్ రెడ్డి, 6 వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ అంజయ్య, డీఎస్పీలు రెహమాన్, వెంకటేష్, రాఘవేంద్రరావు, రమణ మూర్తి, మల్లయ్య స్వామీ, సీతారామ్ మరియు సిఐలు శ్రీనివాస్, నాగరాజు, ఎస్సులు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు బీఆర్ఎస్ ప్రముఖుల విందు



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25, (మనంప్రతినిధి) : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులకు పాల్వంచ బీఆర్ఎస్ ప్రముఖులు బుధవారం మధ్యాహ్నం విందునిచ్చారు. ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచకు విచ్చేసిన ఎంపీ వద్దిరాజు గౌరవార్థం బీఆర్ఎస్ ప్రముఖులు భూక్యా చందూనాయక్ (చంద్రశేఖర్), కిలారి నాగేశ్వరరావులు విందు ఏర్పాటు చేశారు. ఈ విందు సమావేశంలో ఎంపీ రవిచంద్రతో కలిసి ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, వీరా రెడ్డి, గుత్తా వెంకటేశ్వరరావు, బండి అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎంపీ వద్దిరాజును పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు.

## పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్, పోలీస్ అతిథి గృహం ప్రారంభం

- ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా.వినీత్ జి



ఇల్లందు, అక్టోబర్ 25, (మనం న్యూస్): ఇల్లందు పటణంలోని బస్టాండ్ ఏరియాలో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్‌ను, గెస్ట్ హౌస్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జీ బుధవారం ప్రారంభించారు. ప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించేందుకు గాను జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన పోలీసుల కుటుంబాలలో ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబ సభ్యులకు ఇట్టి బంకులలో జీవనోపాధి కల్పించనున్నామని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వివిధ రకాల బందోబస్తులకు ఇల్లందు పట్టణానికి వేరే ప్రాంతాల నుంచి వచ్చే పోలీసుల కోసం ఏర్పాటుచేసిన అతిథి గృహాన్ని లాంఛనంగా ప్రాంభించారు. పోలీస్ అధికారులు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, ఇల్లందు డిఎస్పీ రమణ మూర్తి, సబ్ డివిజన్ సిఐలు కరుణాకర్, రవీందర్, ఇంద్రశేనా రెడ్డి ఆర్ఐలు కామరాజు, కృష్ణారావు, ఎస్ఐలు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## అమ్మవారి లడ్డూ రూ.66వేలు



ఏన్కూరు, అక్టోబర్ 25, (మనం న్యూస్): ఏన్కూరు శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి లడ్డూ రికార్డు ధర పలికింది. మంగళవారం రాత్రి దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజుల పూజల అనంతరం అమ్మవారి నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వాహకులు లడ్డూ పాట నిర్వహించారు. గత 16 సంవత్సరాలుగా దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుండగా 16 కేజీల లడ్డూ వేలంపాట నిర్వహించారు. పోటాపోటీగా సాగిన ఈ వేలం పాటలో ఏన్కూరుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మేడ ధర్మారావు రూ.66,500 రూపాయలకు అమ్మవారి లడ్డూను దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు చందమామ నరసింహారావు, పొన్నం హరికృష్ణ, మాదినేని లెనిన్, వేముల రమేష్ బాబు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ సమిష్టి బాధ్యతగా తీసుకోవాలి

• కలెక్టర్, సిపి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 25, (మనం న్యూస్): జిల్లాలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించుకోవడం సమిష్టి బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ బి. గోపి, నగర పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు తెలిపారు. బుధవారం పోలీస్ హెడ్ క్వార్టర్ కేంద్ర పోలీస్ సాయుధ బలగాలు, జిల్లా పోలీసులతో సంయుక్తంగా నగరంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా కవాతును జెండా ఊపి ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ముందస్తుగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు కేటాయించిన ఇక్కడి సాయుధ బలగాలను ఎస్ఎస్‌టి, ఎస్ఎఫ్‌టి వంటి సర్వైలెన్స్ టీమ్‌లలో కూడా నియమిస్తామని, ఇతర నాఖా బంధీ, వాహనాల తనిఖీలకు కూడా వినియోగిస్తామని చెప్పారు. సమస్యాత్మక కేంద్రాలలో స్థానిక పోలీసులకు సహాయంగా అదనంగా వీరిని నియమించి ప్రశాంత వాతవరణం నెలకొనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో వున్న సమయంలో వర్గ వైషమ్యాలు, అనుచిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, సత్యదూరం అయిన వార్తలను కల్పించి అల్లర్లు, గొడవలు కారణం అయ్యే వారిపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉల్లంఘనలకు పాల్పడేవారిపై నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు, అలాంటి వారిపై ఐపిసి, ఎన్నికల నియామావళి ఉల్లంఘన కింద కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.





## ధరణి అంశంపై బిఆర్ఎస్ ఎన్నికల్లో పోటీకి రావాలి

• ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల, అక్టోబర్ 25 (మనం న్యూస్): కెసిఆర్‌కు, ఆయన మంత్రి వర్గానికి ధరణిపై విశ్వాసముంటే రాబోయే ఎన్నికల్లో ధరణి అంశంపై పోటీకి వెళ్లాలని ఎమ్మెల్సీ, జగిత్యాల కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి సవాల్ విసిరారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న ధరణి సమస్యలు పరిష్కారం కావడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ధరణిని సమీక్షించి, అవసరమైతే నూతన విధానాన్ని రూపొందిస్తామన్నారు. ధరణితో సమస్యలు పరిష్కారం కావడం మాటలా ఉంచి, అసలు సమస్యలే ధరణితో పుట్టుకొచ్చాయని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో సమస్య ఉత్పన్నమైతే ఉన్నతాధికారికి పిర్యాదు చేసి, పరిష్కరించుకునే వారని, ప్రస్తుతం జిల్లాలో అప్పిలేట్ వ్యవస్థను తొలగించి, భూ సమస్యలు ఉంటే కోర్టుకు వెళ్లమనడం సమంజసమేనా అని ప్రశ్నించారు. ధరణితో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు చెబుతున్నారని, అసలు ధరణితోనే సమస్యలు పుట్టుకొచ్చాయన్నారు. హస్నాబాద్ వద్ద భూమి కొనుగోలు చేసిన ఎమ్మెల్సీ కవితకే పట్టాదారు పాసుపుస్తకం జారీ కాలేదని, ధరణి పనితీరుకు ఇది నిదర్శనమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తుందని హరీశ్ రావు అనడం హాస్యాస్పదమని, పటేల్, పట్వారీ వ్యవస్థ ఎప్పుడు రద్దు అయిందో ఆయనకు తెలుసా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఎమ్మెల్యే కాకముందు ఎన్.టి. రామారావు పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ వీఆర్ ఓ, వీఆర్ఎ వ్యవస్థను రద్దు చేయడం తో గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యవస్థ లేకుండా పోయిందన్నారు. విఆర్ఓ, విఆర్ఎల వద్ద మాత్రమే అవినీతి ఉందా..? ప్రభుత్వం పారదర్శకంగా నడుస్తుందా..? స్వచ్ఛమైన పాలన సాగుతుందా..? అని ప్రశ్నించారు.

## కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నియామకం



వెల్గటూర్, అక్టోబర్ 25, (మనం న్యూస్): వెల్గటూర్ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ, దాని అనుబంధ విభాగాలకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షులు గొల్ల తిరుపతి, సింగిరెడ్డి లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, సోమిషెట్టి రమేష్, మండల కమిటీ యూత్ కమిటీ, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా వడకాపురం రవి, జనరల్ సెక్రటరీగా చెన్న కుమారస్వామి, ఎనగందుల నరేష్, జువ్వ అశోక్, బిసి సెల్, మైనార్టీ సెల్ కమిటీ అధ్యక్షుడుగా మహ్మద్ అబ్దుల్ హలీం, బిసి సెల్ అధ్యక్షులు గా బాలసాని మల్లేశ్ గౌడ్‌లను నియమించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, అధికార ప్రతినిధి గాజుల విజయ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, గెల్లు శ్రీనివాస్, సోంశెట్టి రమేశ్, వెంకట స్వామి, శ్రీనివాస్, మహేష్, మల్లేష్, హరీష్, తిరుపతి, శ్రీధర్, పాల్గొన్నారు.

## గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం



వేములవాడ, అక్టోబర్ 25, (మనం న్యూస్): వేములవాడ పట్టణం తిప్పాపూర్ ఏడవ వార్డు కౌన్సిలర్ జోగిని శంకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి చెలిమెడ లక్ష్మినరసింహారావుకు మద్దతుగా బుధవారం 7వ వార్డులో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జోగిని శంకర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుంకపాక రాజు, గంగయ్య, శ్రీకాంత్, బొడ్డు శ్రీనివాస్, జనార్ధన్, జగన్, సంజీవ్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లికి టికెటివ్వని పక్షంలో బిసి నాయకులకు అవకాశమివ్వాలి

• బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు



మంచిర్యాల, అక్టోబర్ 24, (మనం న్యూస్) : బిజెపి కేంద్ర నాయకత్వం రాబోయే ఎన్నికల్లో పార్టీ తరపున మంచిర్యాల నియోజవర్గంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్‌కు టికెట్ కేటాయించని పక్షంలో పార్టీలోని సీనియర్ బిసి నాయకులకు అవకాశం కల్పించాలని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి తులా ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అగల్ డ్యూటీ రాజు, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావులు కోరారు. బుధవారం పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తప్పని పరిస్థితిలో బీసీకి ఇవ్వాల్సి వచ్చినప్పుడు బిజెపిలో చాలా సీనియర్ నాయకులు ఉన్నారని, పార్టీలో పని చేసినటువంటి నాయకులకే ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నామని, ఒకవేళ కాదు అని చెప్పేసి కొత్త వారి కెవరికైనా టికెట్ ఇచ్చినట్లయితే బిజెపిలో ఎవరు కూడా వారితో కలిసి పని చేసేటువంటి అవకాశం లేదన్నారు అంతేకాకుండా రెబెల్ అభ్యర్థులుగా కూడా పోటీ చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని, కావున జాతీయ పార్టీ రాష్ట్ర శాఖ కార్యకర్తల కోరిక మేరకు పార్టీలో పనిచేస్తున్నటువంటి సీనియర్ బీసీ నాయకులకే టికెట్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు స్థానిక మంచిర్యాల పట్టణంలో కొంతమంది వ్యక్తులు పార్టీకి సంబంధం లేక పోయినప్పటికీ మాకే టికెట్ వస్తుందని చెప్పుకుంటూ తప్పుడు ప్రచా రం చేస్తున్నారని అది వాస్తవం కాదని, బిజెపి రాష్ట్ర పార్టీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదన్నారు రెండో లిస్టులో మంచిర్యాల పేరు ఉంటుందని తాము ఆశిస్తున్నామని, కానీ కొంతమంది వ్యక్తులు నిన్న కాక మొన్న పార్టీలో చేరి అంతేకాకుండా కొంతమంది పార్టీలో చేరకముందే బిజెపి టికెట్ తమకే వస్తుందని, తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని, భారతీయ జనతా పార్టీ బీసీల పార్టీ అయినప్పటికీ ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదు అనేది రాష్ట్ర పార్టీ, జాతీయ పార్టీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు కానీ కొంతమంది పార్టీలో చేరనప్పటికీ మాకే టికెట్ వస్తుందని బిజెపి నాయకులను చిన్నచూపు చేసి మాట్లాడడం సరి కాదని అన్నారు ఇంకా ఈ సమావేశంలో బోయిని హరికృష్ణ, ప్రభాకర్ ముద మల్లేష్, పల్లి రాకేష్, అశోక్, పచ్చ స్వప్న, నాగేశ్వరరావు, రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి

• జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 25, (మనం న్యూస్) : త్వరలో జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో చేపట్టే నామినేషన్ ప్రక్రియ పై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్‌లో నామినేషన్ దాఖలు ప్రక్రియ పోస్టల్ బ్యాలెట్‌ల పై రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లా నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు నామినేషన్ ప్రక్రియ పోస్టల్ బ్యాలెట్‌లపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ స్వీకరించే రోజు నుండి ప్రక్రియ ముగిసే రోజు వరకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ దాఖలు సమయమన్నారు. నామినేషన్ దాఖలు ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయాలని, నామినేషన్ దాఖలు సమయంలో అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్‌లో ఎలాంటి బ్లాంక్ లేకుండా చూసుకోవాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం నామినేషన్ పారం అభ్యర్థులు సమర్పించేలా చూడాలని, నామినేషన్ల స్క్రూటిని రిటర్నింగ్ అధికారి మాత్రమే చేయాల్సి ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో వృద్ధులు, దివ్యాంగులు, సర్వీస్ ఓటరు, స్పెషల్ ఓటర్లుతో పాటు తాజాగా 13 రకాల అత్యవసర సేవల సిబ్బందికి సైతం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశంను కేంద్రం ఎన్నికల సంఘం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ఎక్కువ మంది ఉపయోగించుకునేలా ఎన్నికల అధికారులు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఈసారి నోటిఫైడ్ ఓటర్ల జాబితాను తాజాగా విస్తరించిందనీ జిల్లా కలెక్టర్ తెలిపారు.. ఈ జాబితాలో ఎన్నికల విధుల కారణంగా ఓటు వేయలేకపోయే అత్యవసర సేవల ఉద్యోగులకు తాజాగా స్థానం కల్పించిందన్నారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, దూరదర్శన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆలిండియా రేడియో, బిఎస్ఎన్ఎల్, భారతీయ రైల్వే, ఆర్టీసీ, విద్యుత్, ఆరోగ్యం - కుటుంబ సంక్షేమం, ఆహారం, పౌర సరఫరాలు, అగ్నిమాపక శాఖలు, కేంద్ర ఎన్నికల సంఘం ధృవీకరించే జర్నలిస్టులను ఈ విభాగంలో చేర్చారన్నారు. ఆయా సంస్థలు రిటర్నింగ్ అధికారుల ద్వారా ఉద్యోగులకు ఫారం 12డి ఇప్పింది, పోస్టల్ బ్యాలెట్ ఓటు సదుపాయాన్ని కల్పించొచ్చని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓలు ఆనంద్‌కుమార్, మధుసూదన్, మాస్టర్ ట్రైనర్‌లు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమావేశం



నిజామాబాద్, అక్టోబర్ 25, (మనం న్యూస్) : మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నిజామాబాద్ జిల్లా స్థాయి సమావేశం కమిటీ చైర్మన్, జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగింది. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు పి.యాదిరెడ్డి, అదనపు జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్, ఎస్.పద్మశ్రీ, డిపిఆర్ఓ, బి.రవికుమార్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి, ఎన్ఐసి బి.ధర్మానాయక్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కమిటీ పనితీరుపై కూలంకషంగా చర్చించారు. ఇప్పటివరకు ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చిన దరఖాస్తులు, వాటిని పరిశీలించిన విధానం, జారీ చేసిన అనుమతులు తదితర అంశాలను చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎంసిఎంసి కమిటీ క్రమం తప్పకుండా ప్రతి రోజు సమావేశమై పెయిడ్ న్యూస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రచార ప్రకటనలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితర వాటిపై చర్చించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చే దరఖాస్తులకు సంబంధించి వాటిలోని అంశాలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి అభ్యంతరం లేని వాటికే అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఉర్దూ, హిందీ, ఆంగ్ల మాధ్యమాలు సహా అన్ని ప్రధాన దిన పత్రికలు, లోకల్ పేపర్స్, ఈవెనింగ్ ఎడిషన్స్ ప్రతి రోజు పరిశీలిస్తూ ఎన్నికల ప్రచార ప్రకటనలు, పెయిడ్ న్యూస్, ఎన్నికల ప్రవర్తన నియమావళికి భిన్నంగా అభ్యంతరక రీతిలో ఉండే అంశాలతో కూడిన న్యూస్ గుర్తించాలని సూచించారు. పేస్ బుక్, ట్విట్టర్, వాట్స్ యాప్, ఇన్ స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను అనునిత్యం నిర్విరామంగా నిశిత పరిశీలన జరపాలని,, అవసరమైన వాటిని తగిన రీతిలో రికార్డు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి

• సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల, అక్టోబర్ 25 (మనం న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కోరుట్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మేడిగడ్డ బారేజ్‌లో సబ్ కాంట్రాక్టర్‌గా పనిచేసి నాసిరకం నిర్మాణాలు చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో కూడి లోపాలతో నిర్మాణం చేశారని ఇది ప్రభుత్వ కనుసన్నల్లో జరిగిందన్నారు. మేడిగడ్డ ప్రాంతంలో బ్యారేజ్ నిర్మించడానికి అనువైనస్థలమే లేదన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గానీ ఇతర మంత్రులు గానీ ఏ విధమైన ప్రకటన చేయక పోవడం బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు. అలాగే కోరుట్ల నియోజకవర్గం గుండా ఎస్సారెస్పీ ప్రధాన కాల్వ కాకతీయ కెనాల్ వెళ్తుందని, కోరుట్ల నియోజకవర్గంకు కూడా ఈ ప్రాజెక్టు వల్ల నష్టం జరిగిందని ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు ఖచ్చితంగా సమాధానం చెప్పాలన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ. నయీం, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు వసీం తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



లక్షెట్టిపేట్, అక్టోబర్ 25, (మనం న్యూస్): గూడూరు సత్యనారాయణ అనే న్యాయవాది కారును గుర్తు తెలియని దుండగులు దగ్ధం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం పట్టణంలోని న్యాయస్థానం ముందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్ మాట్లాడుతూ న్యాయవాదులపై కక్షిదారులు దాడి చేయడం సమంజసం కాదన్నారు. ఇటీవల న్యాయవాదులు, వారికి సంబంధించిన ఆస్తులను కక్షపూరితంగా ధ్వంసం చేయడం అలవాటుగా మారిందని మండిపడ్డారు. ఇప్పటికే ఎన్నోసార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు న్యాయవాదుల పరిరక్షణ చట్టం తీసుకురావాలని విన్నవించినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఒక న్యాయవాది తన విధులు నిర్వహించే క్రమంలో ఎవరిపై ఎలాంటి వ్యక్తిగత కక్షతో కేసులు వాదించడం జరుగదన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. సీనియర్ న్యాయవాది రాజేశ్వర్ రావు మాట్లాడుతూ గూడూరు సత్యనారాయణ అడ్వకేట్ కార్ ను ధ్వంసం చేసిన నిందితులను పోలీసులు గుర్తించి కఠినంగా శిక్షస్తేనే ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అక్కల శ్రీధర్, షఫీక్, మల్లికార్జున్, అశోక్, ప్రకాశం,శివ, వినీత పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో అధికారులు.. స్వాహా పర్వంలో కబ్జాదారులు



బెల్లంపల్లి, అక్టోబర్ 25, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమై ఉండగా, కబ్జాదారులు కనిపించిన భూములను స్వాహా చేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్ ,శంషీర్ నగర్, జాతీయ రహదారిని ఆనుకోని పంచముఖ విగ్రహం వద్ద ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యధేచ్ఛగా అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. బుధవారం కన్నాల బస్తీ ఫైర్ స్టేషన్ ప్రక్కన గల ప్రభుత్వ స్థలములో ఎటువంటి అనుమతులు లేకుండా పునాదులు పడ్డాయి. దీనిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా కూడా రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పై ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు ఇంటి నంబర్ల కేటాయించడం పట్ల అధికారుల తీరుపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టితే పలువురికి చెయ్యి తడపాల్సి వస్తోంది. మున్సిపల్ అధికారులు ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేస్తే ప్రభుత్వానికి కొంచెమైనా ఆదాయం సమకూరుతుందని పలువురు కోరుతున్నారు.

## కారు బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



శంకరపట్నం, అక్టోబర్ 25, (మనం న్యూస్) : కారు బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన మాతంగి నారాయణ (45) విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం తన ద్విచక్ర వాహనంపై రాజాపూర్ నుండి కేశవపట్నం వెళుతుండగా కరీంనగర్ నుండి హుజురాబాద్‌కు వస్తున్న కారు మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద బైకును ఢీకొట్టింది. దీంతో నారాయణకు రెండు కాళ్లు విరిగి రోడ్డుమీద పడడంతో స్థానికులు చూసి 108కి ఫోన్ చేశారు. తక్షణమే స్పందించిన సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి, పైలెట్ కాజా ఖలీల్ ఉల్లాలు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని ప్రథమ చికిత్స అందిస్తూ, హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు.

## పోచారానికి కుల సంఘాల మద్దతు



బాన్సువాడ, అక్టోబర్ 25, (మనం న్యూస్) : బాన్సువాడ శాసనసభ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికి బీర్కూరు మండలం బైరాపూర్ గ్రామానికి చెందిన అన్ని కుల సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. బుధవారం బాన్సువాడలోని పోచారం శ్రీనివాస రెడ్డి నివాసంలో ఆయనను కలిసిన ముదిరాజ్, యాదవుల, కురుమ, గౌడ, వడ్డెర, ముస్లిం, నాయిబ్రాహ్మణ కుమ్మరి, కమ్మరి, చాకలి కుటుంబాల సభ్యులు తమ ఏకగ్రీవ మద్దతు తీర్మాణాలను పోచారంకు అందజేసారు. ఈ సందర్భంగా పలువురు కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో పోచారం బైరాపూర్ గ్రామానికి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసి గ్రామంలో అన్ని రకాల మౌళిక వసతులను కల్పించారని తెలిపారు. పేదలకు సేవ చేసే పోచారం శ్రీనివాసరెడ్డికి బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికలలో శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన బైరాపూర్ గ్రామస్తులకు పోచారం ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితో పని చేస్తేనే విజయం సాధిస్తాం

- బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ నాయకులు పశువుల సంతల కొనుగోలు చేస్తున్నారు
- సీనియర్ నాయకులపై అసమ్మతి సెగ
- ముత్తారంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు





ముత్తారం, అక్టోబర్ 25, (మనం న్యూస్) : బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితోనే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యేక అభ్యర్థి పుట్ట మధు అన్నారు. బుధవారం ముత్తారం మండల కేంద్రాల్లోని ఫంక్షన్ హాల్‌లో మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పుట్ట మధు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకులను సంతలో పశువులను కొనుగోలు చేసినట్లు చేస్తు న్నారని పుట్ట మధు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తిరిగి గడపగడపకు కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోతో పాటు తన సొంత మేనిఫెస్టో గురించి వివరించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నిమోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంఖ్యాకంటే బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సంఖ్య ఎక్కువగా ఉందని ఆయన తెలిపారు. కేవలం ఓటమి భయంతోనే శ్రీధర్ బాబు బిఆర్ఎస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీత నాయకుల మాటలకు విరుగుడుగా బిఆర్ఎస్ కార్యకర్తలు మాట్లాడాలని ఆయన హితబోధ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రకారం చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఇప్పటివరకు జరిగిన రెండు సర్వేలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపొందుతుందని తెలిపారన్నారు.

### సీనియర్ నాయకులపై అసమ్మతి సెగ

ముత్తారంలో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ ఎదుట మండలంలోని పారుపల్లికి చెందిన పర్శ శ్రీనివాస్ అనే నాయకుడు అసమ్మతి సెగను వెళ్లగక్కారు. మండలంలోని ఓ ముగ్గురు నాయకులు ఏ పార్టీకి వెళ్లిన వారిదే పెత్తనమని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వారి పెత్తనంతో బిఆర్ఎస్ సామాన్య కార్యకర్తలను అనుగదొక్కుతున్నారని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### పుట్ట మదన్న నువ్వు బంగారం

మదన్న నువ్వు బంగారమని నీ మీద ప్రేమే కానీ వ్యతిరేకత లేదని, సీనియర్ నాయకుల బాగోతం బాగా లేదన్న,అని ఆవేదనను వెళ్లగక్కారు. సర్పంచి పరిశలక్ష్మి కుమారుడైన నన్నే చేరికల అప్పుడు సభా అధ్యక్షత వహించే అధ్యక్షుడే పిలవకుండా విస్మరించడంపై జెడ్పి చైర్మన్‌ను నిలదీశారు. మధు మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడుతుందని, తమ్ముడు అందరు కలిసికట్టుగా పనిచేసి గెలుపుకు కృషి చేయాలి, కానీ పట్టు విడుపులు ఈ సమయంలో కాదు అని పుట్ట మధు గ్రహించి శ్రీనివాసను శాంతింప జేశారు. అనంతరం మండలంలోని పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్,జెడ్పిటిసి చెలకల స్వర్ణలత అశోక్‌యాదవ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి, బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి, అధ్యక్షులు కిషన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజిరెడ్డి, సర్పంచులు పులిపాక నాగేష్, సంపత్‌రావు, మహేందర్ యాదవ్, పర్శలక్ష్మి శ్రీనివాస్, సతీష్‌గౌడ్, ఉప్పు సుగుణ శ్రీనివాస్, తుంగని సమ్మయ్య, ఎంపీటీసీలు బియ్యాని శ్యామల సదానందం, రామగళ్ళ పోచమ్మ మధుకర్, రవీందర్‌రావు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారంలో ఘనంగా దుర్గాదేవికి వీడ్కోలు

- దుర్గామాత శోభ యాత్రలో పాల్గొన్న భక్తులు



ముత్తారం, అక్టోబర్ 25, (మనం న్యూస్) : ముత్తారం మండలంలో బుధవారం దుర్గాదేవికి వీడ్కోలు యాత్రను భక్తులు ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాసర్లగడ్డ హనుమాన్ దేవాలయం వద్ద దసరా శరన్నరాత్రులలో భాగంగా నెలకొల్పిన దుర్గామాత నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా శోభా యాత్ర గ్రామంలోని వాడవాడలలో దుర్గా మాతను భక్తి శ్రద్ధలతోటి గ్రామప్రజలు మంగళ హారతితో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత భక్త మండలి సభ్యులు, దుర్గామాత మాల ధారణ ధరించిన భక్తులు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయ రమణారావు గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

- కాంగ్రెస్ జోరు కారు బేజారు
- దినదినంగా కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజా ఆదరణ



ఎలిగేడు, అక్టోబర్ 25, (మనం న్యూస్) : గ్రామాల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సహకరించకపోవడం వల్లే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ఎలిగేడు, ధూళికట్ట సర్పంచులు సింధుజ,గొల్లె కావేరి భూమేష్‌లో అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీలో చేరితే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తా మని టిఆర్ఎస్ పార్టీలో చేరితే స్థానిక ఎమ్మెల్యే సహకరించలేదని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి కోసం నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తే బిల్లులు రావడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడన్నారు. ఎలిగేడు మండల కేంద్రంలో ఈ సర్పంచి ధైర్యం చేసి 25 ఫీట్ల రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టి సీసీ రోడ్డు వేస్తే ఎమ్మెల్యే ఒక్క రూపాయి ఫండ్ కూడా పెట్టలేదని సర్పంచ్ సింధుజ అన్నారు. అభివృద్ధికి సహకరించి బిల్లులు ఇప్పించాలని అడిగితే ఎస్సీ సర్పంచని గౌరవం లేకుండా కనీస మర్యాద ఇవ్వలేదని ధూళికట్ట సర్పంచి గొల్లె కావేరి ఆరో పించారు. బిఆర్ఎస్ పార్టీలో దళిత సర్పంచులకు దళిత నాయకులకు విలువలేదని కొంత మందిని దళిత బంధు ఇస్తామని నాయకులు తమ వెంట తిప్పుకొని ఆశల పల్లకిలో పూరిస్తున్నారని ఇప్పటికైనా దళితులు ఆత్మాభిమానాన్ని చంపుకొని ఆ పార్టీలో కొనసాగ వద్దని హితవుపలికారు.

## వాగేశ్వరి కళాశాల అధ్యాపకుడు రవికుమార్‌కు డాక్టరేట్ ప్రదానం



తిమ్మాపూర్, అక్టోబర్ 25, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ తాళ్ళపల్లి రవి కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. 'డిప్ సెంటిమెంట్ అనాలసిస్ మెథడ్స్ యూసింగ్ మిషన్ లెర్నింగ్ ఫర్ ఎక్స్ట్రక్షన్ ఆఫ్ బ్రాండ్ వాల్యూఫర్ వేరియస్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందించినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంధ్ర శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తాన్ పూర్ జెఎన్టీయు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ జి. నరసింహ పర్యవేక్షణలో ఈ పరిశోధన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాగేశ్వరి కళాశాల అధ్యాపకుడు రవికుమార్‌ను కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వి.వినోద్, సిహెచ్. ప్రకాశరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, కంప్యూటర్ సైన్స్ విభాగధి పతి డాక్టర్ ఎన్. చంద్రమౌళి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వండి

- వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్



వేములవాడ, అక్టోబర్ 25, (మనం న్యూస్): తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో అవకాశమివ్వాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం వేములవాడ పట్టణం గాంధీనగర్, శివానగర్‌లో ఆయన గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500, 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ప్రతి ఏటా రైతులకు కౌలు, రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు పెట్టుబడి సహాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, సంవత్సరానికి 500 రూపాయలు వరి పంటకు పంట బోనస్ అలాగే గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 2 యూనిట్ల విద్యుత్తు ఉచితం, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లులేని ప్రతి పేదవారికి ఇంటి స్థలం, 5 లక్షల రూపాయలు సహాయం, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయలు, విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాలలు, చేయూత పథకం కింద 4వేల రూపాయలు, వృద్ధులకు నెలవారి పింఛన్లు, 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తుక్కుగూడ సభలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రకటించిన హామీలను గడపగడపకు ఆయన వివరించారు. తెలం గాణ రాష్ట్రన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్ కూర గాయల కొమరయ్య, పాత సత్యలక్ష్మి, సూగురి లక్ష్మి, కనికరపు రాకేష్, తోట లహరి, కోలకాని రాజు, లింగంపల్లి కిరణ్, వస్తాది కృష్ణ చాంద్ పాషా, సాబీర్, నీలం గురవయ్య, మండల సందీప్, పోతారం నవీన్, చిలివేరి శ్రీనివాస్, ఎర్రం రాజు, తంగేళ్ల గణేష్, అక్కనపల్లి నరేష్, పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- రాజన్న సిరిసిల్ల డిఎస్పీ ఉదయ్ రెడ్డి




రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25, (మనం న్యూస్): శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసుల అమరవీరుల త్యాగాలు చిరస్మణీయమని, అమరవీరుల త్యాగాలు ప్రజలు మరువకూడదని సిరిసిల్ల డిఎస్పీ ఉదయ్ రెడ్డి తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం టౌన్ పోలీస్ ఎన్జీవో ఆధ్వర్యంలో సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసి కొవ్వొత్తిని వెలిగించి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ఉపేందర్, ఎస్ఐ ప్రేమానందం, ఆర్ఎస్ఐ రమేష్ పోలీస్ సిబ్బంది, ఎన్జీవో ఓజా పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కొమురంభీం ఆసిఫాబాద్, అక్టోబర్ 25, (మనం న్యూస్): అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర అతి ముఖ్యమైందని, అప్రమత్తంగా ఉంటూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఈవిఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లచే సెక్టార్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని, సెక్టార్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఈవీఎం, వివి ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చేసి సిబ్బందికి ఎన్నికల రోజున తగు సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజున తమకు కేటాయించిన రూట్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈవీఎంలలో సమస్య తలెత్తితే రిజర్వ్ ఈవీఎంలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షకులచే నివృత్తి చేసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో పతకం సాధించిన శ్రీవత్సవకు ఘన సన్మానం




కరీంనగర్, అక్టోబర్ 25, (మనం న్యూస్): వరల్డ్ కరాటే యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల కెనడాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో కాంస్య పతకం సాధించిన గాంధీ ఆస్పత్రి యూరాలజిస్టు వైద్యులు సతీష్‌కుమార్ కుమారుడు శ్రీవత్సవ శరత్ స్మిత్‌ను జన చైతన్య సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు జాడి బాలరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నగరంలో ఘనంగా సన్మానించారు. నగరంలోని 18వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీవత్సవను శాలువాతో సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బాలరెడ్డి మాట్లాడుతూ శ్రీవత్సవ పతకాన్ని సాధించడం దేశానికి గర్వకారణమన్నారు. పిల్లలు శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గోల కిష్టయ్య, గోల శంకర్, రేడియో రాములు, దుర్గం ఆంజనేయులు ,ఎం లక్ష్మిరాజం, జాడి భూమయ్య, రావుల భాస్కరాచారి ,నాయకులు పెసర స్వామి ,కౌసల్య కామెర ,అనిత ,గోలే అంజలి, జాడి శివ, సాయి చరణ్, లలిత, ఆదిత్య, అరవింద్, గోలే అజయ్ వర్మ, దుర్గం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుక్షణం భద్రతతో పని చేయాలి

- సేఫ్టీ జీఎం



రామగిరి, అక్టోబర్ 25, (మనం న్యూస్): గనిలో విధులు నిర్వహి స్తున్నప్పుడు అనుక్షణం భద్రతతో పనిచేయాలని సేఫ్టీ జనరల్ మేనేజ ర్ కే.గురవయ్య అన్నారు. జీఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్. సాంబయ్య,ఏపీ ఏ జీఎం కే.వెంకటేశ్వర్లు,ఆర్జీ-3 జీఎం ఎన్. సుదాక రరావుతో కలిసి అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించి, రక్షణపై తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. పనిస్థలాల వద్ద ఉద్యోగులతో మాట్లాడి, రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంచ్ ఎంట్రీల పనిస్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సేఫ్టీ జీఎం మాట్లాడుతూ పనిస్థలాలలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, భద్రతతో కూడిన విధులు నిర్వహించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వీరితో పాటు ప్రాజెక్ట్ అధికారులు కే. నాగేశ్వరరావు, కే. రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్లు టి. రఘురాం, ఎం. నాగరాజు, సూపరిండెంట్ ఆఫ్ మైన్స్ కే. జనార్ధన్‌లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



ముత్తారం, అక్టోబర్ 25, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీకి ఆకర్షి తులై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం సమక్షంలో బుధవారం కందుల రమేష్, అలువోజు వెంకటేష్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదనందం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పెగడ కుమార్, ఉపాధ్యక్షుడు వైద్య రాజేందర్, వార్డ్ మెంబర్ గీట్ల రమాదేవి, గీట్ల జనార్ధన్‌రెడ్డి, గూట్ల శంకర్, మండల సీనియర్ నాయకుడు బక్కతట్ల కుమార్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గంగారం సర్పంచ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింట ప్రచారం



కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 25, (మనం న్యూస్) : గంగారం గ్రామపంచాయతీలో గల గుడ్లపల్లెలో గౌరవ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ బు ధవారం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడి తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షు లు ముసుకు శ్రీనివాస్, వార్డు మెంబర్లు ఎండి ఊషణ్, దామ లావణ్య రమేష్, దామ శారధ ర వి, ముస్కు సౌజన్య, అశోక్ గ్రామశాఖ ఉపాధ్య క్షులు ముస్కు బుచ్చన్న, సింగిల్ విండో మాజీ డై రెక్టర్ ముస్కు కొండయ్య, జంగిలి రాజన్న, సుంకరి గట్టయ్య, సుంకరి మల్లయ్య, జంగిలి కుమార్, కార్యకర్తలు ఇట్టి కార్యక్రమం చే పట్టడం జరిగింది.



## బిఆర్ఎస్‌లో చేరిన యువకులు



జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 25, (మనం న్యూస్): అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన అరవై మంది యువకులు బుధవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు, సర్పంచ్ స్వప్న రాజేశ్వర రెడ్డి, రైతు బందుసమితి కన్వీనర్ జుంబర్తిశంకర్, ఉపసర్పంచ్ వెంకటేష్, యూత్ మండల అధ్యక్షులు శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు లోకిని చంద్రమౌళి, మండల పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మ గంగాధర్, గంగ మల్లయ్య, పిట్ట గంగాధర్, భూమయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్తు, నాయకులు దన్నపు నేనిశ్రీనివాస్, గంగారెడ్డి, పల్లికొండ రాజు,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజయ్య, సతీష్, మదాసు రవి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



మంచిర్యాల, అక్టోబర్ 25, (మనం న్యూస్): దండేపెల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బత్తుల చందు, చుంచు వెంకటేశ్వర్లు, అక్కల అశోక్ లు మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# వార్నర్ శతకం.. శివాలెత్తిన మ్యాక్సీ..

వన్డే ప్రపంచకప్లో ఆడుతున్న పలు జట్లు 350 ను మినిమం టార్గెట్గా ఫిక్స్ చేసుకున్నట్టున్నాయి. చిన్నా, పెద్ద జట్లు అనే తేడాలేకుండా బ్యాటర్లు బ్యాట్ ఝుళిపిస్తున్నారు. గడిచిన నాలుగైదు రోజులుగా సౌతాఫ్రికా, ఆస్ట్రేలియాలు తమ తమ గత మ్యాచ్లలో ప్రత్యర్థుల ఎదుట 300 ప్లస్ టార్గెట్ను నిలిపాయి. తాజాగా ఆస్ట్రేలియా కూడా మరోసారి రెచ్చిపోయి ఆడి నెదర్లాండ్స్ ఎదుట 400 పరుగుల భారీ లక్ష్యాన్ని నిలిపింది. అంతగా అనుభవంలేని నెదర్లాండ్స్ బౌలర్లను ఉతికారేసింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ (93 బంతుల్లో 104, 11 బౌండరీలు, 3 సిక్సర్లు) బ్యాక్ టు బ్యాక్ సెంచరీలతో మరోసారి అద్భుతమైన ఇన్నింగ్స్తో అలరించాడు. వార్నర్కు తోడుగా మ్యాక్స్వెల్ (44 బంతుల్లో 106, 9 ఫోర్లు, 8 సిక్సర్లు) కూడా ఆఖర్లో శివాలెత్తడంతో ఆసీస్.. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 399 పరుగుల భారీ స్కోరు చేసింది. స్టీవ్ స్మిత్ (68 బంతుల్లో 71, 9 ఫోర్లు, 1 సిక్సర్), మార్నస్ లబూషేన్ (47 బంతుల్లో 62, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) మిడిలార్డర్లో ఆసీస్ స్కోరుబోర్డును నడిపించారు.

### వార్నర్ రికార్డు శతకం..

తొలి వికెట్కు మిచెల్ మార్ష్తో 28 పరుగులు జోడించిన వార్నర్.. తర్వాత స్టీవ్ స్మిత్తో కలిసి రెండో వికెట్ కు 132 పరుగులు జతచేశాడు. గత నాలుగైదు మ్యాచ్లుగా తడబడుతున్న స్మిత్ నేటి మ్యాచ్లో అర్ధ సెంచరీతో కదంతొక్కాడు. స్మిత్ నిష్క్రమణ తర్వాత వార్నర్.. లబూషేన్తో కలిసి 76 బంతుల్లోనే 84 పరుగులు జోడించాడు. ఇందులో 62 పరుగులు లబూషేన్వే కావడం విశేషం. 40 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేసిన వార్నర్.. 91 బంతుల్లో శతకం పూర్తి చేశాడు. వరల్ కప్లో అతడికి ఇది వరుసగా రెండో సెంచరీ. మొత్తంగా వన్డే ప్రపంచకప్లో ఆరోవది. సెంచరీ తర్వాత వార్నర్ వాన్ బీక్ వేసిన 40వ ఓవర్లో తొలి బంతికే ఆర్యన్ దత్కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

### మ్యాక్సీ బాదుడు..

వార్నర్ నిష్క్రమణ తర్వాత ఆసీస్ స్కోరు బోర్డును పరుగెత్తించే బాధ్యతలను మ్యాక్స్వెల్ తీసుకున్నాడు. కామెరూన్ గ్రీన్ (8) రనౌట్ అయినా కెప్టెన్ పాట్ కమిన్స్ను అవతలి ఎండ్లో నిలబెట్టి వీరబాదుడు బాదాడు. వాన్ మీకెరెన్ బౌలింగ్లో 4, 6 కొట్టిన అతడు బస్ డీ లీడ్వేసిన మరుసటి ఓవర్లో రెండు భారీ సిక్సర్లు బాదడమే గాక వన్డేలలో 24వ అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. వాన్ బీక్ వేసిన 48వ ఓవర్లో కూడా 6, 4, 6 తో విరుచుకుపడ్డాడు. 28 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసిన మ్యాక్సీ.. దొరికిన బంతిని దొరికినట్టు బాదాడు. 48వ ఓవర్ ముగిసేటప్పటికి 37 బంతుల్లో 75 పరుగులు చేసిన మ్యాక్సీ.. బస్ డీ లీడ్ వేసిన 49వ ఓవర్లో 4, 4, 6, 6 బాది 40 బంతుల్లోనే సెంచరీ పూర్తిచేశాడు. వరల్ కప్లో అత్యంత వేగవంత మైన సెంచరీ ఇదే కావడం గమ నార్హం. ఇదే వరల్ కప్లో సౌతాఫ్రికా ఆటగాడు ఎయిడెన్ మార్క్రమ్.. శ్రీలంకపై 49 బంతుల్లోనే సెంచరీ చేయడమే ఇదివరకు రికార్డుగా ఉంది. కమిన్స్తో కలిసి మ్యాక్స్వెల్ ఏడో వికెట్కు 44 బంతుల్లోనే 103 పరుగులు జోడించగా ఇందులో కమిన్స్ చేసినవి 8 పరుగులు మాత్రమే. ఆఖరి పది ఓవర్లలో ఆసీస్ ఏకంగా 131 పరుగులు చేయడం విశేషం. డచ్ బౌలర్లలోవాన్ బీక్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. బస్ డీ లీడ్ పది ఓవర్లలో ఏకంగా 115 పరుగులు సమర్పించుకోవడం గమనార్హం.



# వార్నర్ బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు..



నెదర్లాండ్స్తో ఢిల్లీ వేదికగా జరుగుతున్న 24వ లీగ్ మ్యాచ్లో ఆసీస్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ సెంచరీతో చెలరేగాడు. వార్నర్కు ఇది ఈ ప్రపంచకప్లో వరుసగా రెండో సెంచరీ కావడం గమనార్హం. గత మ్యాచ్లో పాకిస్తాన్తోనూ శతకం బాదిన వార్నర్.. తాజాగా నెదర్లాండ్స్తోనూ అదే సీన్ రిపీట్ చేశాడు. 40 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసిన వార్నర్.. 91 బంతుల్లో 11 బౌండరీలు, మూడు సిక్సర్ల సాయంతో శతకం పూర్తి చేశాడు. ఈ సెంచరీతో వార్నర్.. వరల్ కప్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్లలో రోహిత్ శర్మ (7) తర్వాత ఆరు సెంచరీలతో సచిన్ టెండూల్కర్తో కలిసి రెండో స్థానంలో ఉన్నాడు. వార్నర్తో పాటు స్మిత్ (71), మార్నస్ లబూషేన్ (62)లు రాణించడంతో ఆసీస్ 40 ఓవర్లకు ఐదు వికెట్లు కోల్పోయి 266 పరుగులు చేసింది. మ్యాక్స్వెల్, గ్రీన్ వంటి హిట్టర్లు ఉన్న నేపథ్యంలో ఆసీస్ భారీ స్కోరుపై కన్నేసింది.

### సెంచరీ కోసం 12 ఓవర్ల నిరీక్షణ

ఈ మ్యాచ్లో స్టీవ్ స్మిత్తో కలిసి రెండో వికెట్ కు 137 పరుగులు జోడించిన వార్నర్.. సెంచరీ చేసేందుకు 12 ఓవర్లు ఆడాల్సి వచ్చింది. స్మిత్ అవుట్ అయ్యేటప్పటికీ వార్నర్.. 60 బంతుల్లో 78 పరుగులతో ఉన్నాడు. కానీ స్మిత్ స్థానంలో వచ్చిన లబూషేన్.. వార్నర్కు స్ట్రైకింగ్ ఇవ్వలేదు. 78 నుంచి వందకు చేరడానికి వార్నర్ తీసుకున్నది 31 బంతులే అయినా అందుకు ఏకంగా డజను ఓవర్ల పాటు ప్రేక్షకులకు పరీక్ష పెట్టాడు. లబూషేన్ తన సహజ శైలికి భిన్నంగా ధాటిగా ఆడటం మరో విశేషం. వాన్ డెర్ మెర్వ్ వేసిన 34వ ఓవర్లో లబూషేన్.. సిక్స్, రెండు బౌండరీలు బాది అర్ధ సెంచరీకి చేరువయ్యాడు. ఆర్యన్ దత్ బౌలింగ్ లో 6, 4తో 60లలోకి వచ్చినా వార్నర్ మాత్రం అప్పటికీ 96 పరుగుల వద్దే ఉన్నాడు. అయితే లబూషేన్ నిష్క్రమించాక వచ్చిన ఇంగ్లిస్.. 13 పరుగులు పూర్తయ్యాక ఎట్టకేలకు వార్నర్ లీడ్ వేసిన 39వ ఓవర్లో మూడో బంతిని బౌండరీకి తరలించి శతకం పూర్తిచేశాడు. వన్డే కెరీర్లో వార్నర్కు ఇది 22వ శతకం. వరల్ కప్లో అయితే ఆరోవది.


# పసికూన ముందు కొండంత లక్ష్యం..!



ఆసీస్ ఆల్రౌండర్ మ్యాక్స్వెల్ దెబ్బకు పసికూన నెదర్లాండ్స్ విలవిల్లాడింది. నెదర్లాండ్స్ బౌలింగ్ అటాక్ను ఊచకోత కోసిన మ్యాక్స్వెల్ బౌండరీల సునామీ సృష్టించాడు. కేవలం 40 బంతుల్లోనే సెంచరీ బాది వరల్ కప్ చరిత్రలోనే ఫాస్టెస్ట్ సెంచరీ బాదిన బ్యాటర్గా రికార్డు సృష్టించాడు. మ్యాక్స్వెల్ బాదుడుకు ఆసీస్ భారీ స్కోరు చేసింది.

ఢిల్లీ వేదికగా నెదర్లాండ్స్తో జరుగుతున్న మ్యాచ్లో మొదట బ్యాటింగ్కు వచ్చిన ఆసీస్ చెలరేగింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ (104) వరుసగా రెండో మ్యాచులో సెంచరీతో చెలరేగాడు. అతనితోపాటు స్టీవ్ స్మిత్ (71), మార్నస్ లబుషేన్ (62) అర్ధసెంచరీలతో మెరిశారు. తమ శైలికి భిన్నంగా ఆడిన స్మిత్, లబుషేన్ వేగంగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. అయితే వార్నర్ అవుటైన తర్వాత ఆసీస్ బ్యాటింగ్ తడబడుతుందని అంతా అనుకున్నారు. స్టొయినిస్ స్థానంలో ఆడుతున్న కామెరూన్ గ్రీన్ (8) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. దీంతో ఆసీస్ వేగానికి బ్రేకులు పడినట్లే అనిపించింది. ఇలాంటి సమయంలో 40వ ఓవర్లో బ్యాటింగ్కు వచ్చిన మ్యాక్స్వెల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. వచ్చీ రావడంతోనే నెదర్లాండ్స్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. బౌండరీల మోత మోగించిన అతను.. ఏకంగా 9 ఫోర్లు, 8 సిక్సులు బాదాడు. ఈ క్రమంలో కేవలం 40 బంతుల్లోనే సెంచరీ బాది వరల్ కప్ చరిత్రలోనే అత్యంత వేగంగా సెంచరీ పూర్తి చేసిన బ్యాటర్గా రికార్డు సృష్టించాడు. మ్యాక్స్వెల్ పరుగుల సునామీతో ఏకంగా 400 మార్కును అందుకునేలా కనిపించింది. కానీ సెంచరీ తర్వాత మ్యాక్స్వెల్ వెంటనే అవుట్ కావడంతో ఆ స్కోరుకు ఒక్క పరుగు దూరంలో నిలిచిపోయింది. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 399 పరుగులు చేసి, నెదర్లాండ్స్ ముందు కొండంత లక్ష్యాన్ని ఉంచింది. నెదర్లాండ్స్ బౌలర్లలో లోగన్ వాన్ బీక్ 4 వికెట్లతో రాణించగా బాస్ డీ లీడ్స్ 2 వికెట్లు, ఆర్యన్ దత్ ఓ వికెట్ దక్కించుకున్నారు.




# రవితేజ-గోపీచంద్ సినిమాలో పాపులర్ డైరెక్టర్

టాలీవుడ్ మోస్ట్ క్రేజీ కాంబినేషన్లలో ఒకటి రవితేజ-గోపీచంద్ మలినేని. ఇప్పటికే డాన్ శీను, బలుపు, క్రాక్ లాంటి బ్లాక్ బస్టర్లను ప్రేక్షకులకు అందించిన ఈ ఇద్దరూ కలిసి మరో సినిమా చేస్తున్నారని తెలిసిందే. టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ ఆర్‌టి4జిఎం(వర్కింగ్ టైటిల్)గా ఈ సినిమాను నిర్మిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యేర్నేని, రవిశంకర్, రవితేజ, గోపీచంద్ మలినేని.. కంప్లీట్ బ్లాక్ అవుట్‌ఫిట్లో దిగిన స్టిల్ ఒకటి ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఆర్‌టి4జిఎం ప్రాజెక్ట్లో పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్ భాగస్వామ్యం కాబోతున్నాడు. ఇంతకీ అతడెవరనే కదా మీ డౌటు. ఇటీవలే మార్క్ ఆంటోనీ సినిమాలో వన్ ఆఫ్ ది కీ రోల్లో నటించిన సెల్వరాఘవన్. ఈ టాలెంటెడ్ యాక్టర్ను టీంలోకి స్వాగతం పలుకుతూ ట్వీట్ చేశారు మేకర్స్. ఇందులో సెల్వరాఘవన్ పాత్ర చిరస్థాయిగా గుర్తుండి పోయేలా ఉంటుందని చెప్పారు మేకర్స్. క్రాక్ తర్వాత మైత్రీమూవీ మేకర్స్, రవితేజ, గోపీచంద్ మలినేని కాంబోలో వస్తున్న నాలుగో సినిమా కావడంతో.. మరో మాస్ ఫీస్ట్ గ్యారంటీ అని చెబుతున్నారు అభిమానులు. సెల్వ రాఘవన్.. డైరెక్టర్గానే కాదు.. యాక్టర్గా సూపర్ పాపులర్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. బీస్ట్, సాని కాయిధమ్, ఫర్హానా చిత్రాల్లో కీ రోల్లో నటించాడు. మరి రవితేజ సినిమాలో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నాడన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.

మనం సినిమా
manamcinema



## సక్సెస్‌పై అర్జున్ రాంపాల్ ఇంట్రెస్టింగ్ పోస్ట్!

నందమూరి బాలకృష్ణ హీరోగా, డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి చిత్రం ప్రేక్షకులను, అభిమానులని విశే షంగా ఆకట్టుకుంటుంది. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో శ్రీ లీల, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ చిత్రం సక్సెస్ పై అర్జున్ రాంపాల్ సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భగవంత్ కేసరిపై ప్రేమను కురిపించిన ప్రేక్షకులకి కృతజ్ఞతలు. అంతేకాక డైరెక్టర్ అనిల్ రావిపూడి దగ్గర నుండి, శ్రీ లీల, కాజల్ అగర్వాల్‌తో పాటుగా, నిర్మాత సాహు గారపాటి, మ్యూజిక్ డైరెక్టర్ థమన్‌లతో పాటుగా బాలకృష్ణలపై ప్రశంసల వర్షం కురిపించారు. అంతేకాక తన టీమ్ గురించి కూడా పేర్కొన్నారు.

# మరింత పెరిగిన చందమామ సోయగం..



అందాల చందమామ కాజల్ అగర్వాల్ రీ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. లక్ష్మీ కళ్యాణ్ తో హీరోయిన్‌గా పరిచయం అయింది కాజల్.ఆతర్వాత వరుస లతో ఫుల్ బిజీగా మారింది . తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది కాజల్ అగర్వాల్ అందాల చందమామ కాజల్ అగర్వాల్ రీ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. లక్ష్మీ కళ్యాణ్‌తో హీరోయిన్‌గా పరిచయం అయింది కాజల్. ఆ తర్వాత వరుస లతో ఫుల్ బిజీగా మారింది. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది కాజల్ అగర్వాల్ టాలీవుడ్‌లో దాదాపు అందరు స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది కాజల్ అగర్వాల్. ఇక ఇప్పుడు భగవంత్ కేసరి తో సాలిడ్ హిట్ అందుకుంది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ వస్తున్నాయని తెలుస్తోంది. అయితే కాజల్ కేవలం సీనియర్ హీరోలతోనేలు చేస్తుందా లేదా యంగ్ హీరోలల్లోనూ నటిస్తుందా అని ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు. సోషల్ మీడియాలో కాజల్ అగర్వాల్ తన అందాలతో రచ్చ చేస్తోంది. తల్లి ఐనా కూడా తనలో గ్లామర్ ఏమాత్రం తగ్గలేదు . ఇందుకు సోషల్ మీడియాలో కాజల్ షేర్ చేసిన ఫొటోలే సాక్ష్యం.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.